

మీపై ఏదైనా ప్రభావం పడినప్పుడు లేదా మీకు ఏదైనా జరిగినప్పుడు, మీరు దాని కారణాన్ని వెతుకుతా రు. మరియు ఆ కారణమే అంతి మ కారణమని మీరు నమ్ముతారు! ప్రియమైనవారలారా, అది నిజం కాదు.ఎవరైనా మిమ్మల్ని మీ పద వి నుండి తొలగిస్తే, దానికి కారణం మీ బాస్ అని మీరు అనుకుంటా రు. "నా బాస్ నన్ను పదవి నుండి తొలగించారు". ప్రియ-ఎమైనవార లా రా, అది నిజం కాదు. కారణం బా స్ కాదు; ఆ కారణానికి అతీతంగా చూడండి - అక్కడ ఏముంది? జరి గే ప్రతిదానికీ ఆదిమ కారణమైన ఒక అదృశ్య కారణం ఉంది. కర్మ సిద్ధాంతానికి ఇదే కేంద్ర బిందువు. కనిపించే కారణం, అసలైన కార ణం కాదు, కానీ ఒక అంతిమ కార ణం ఉంది. అది మిమ్మల్ని ఆ అం తిమ కారణం వద్దకు తీసుకువెళు తుంది, అదే సృష్టి అంతటికీ అంతి మ కారణం.ఈ జ్ఞానం మిమ్మల్ని ఎంతో స్థిరంగా, బలంగా చేస్తుంది. అప్పుడు మీరు కారణ-ఫలితాల ప్ర పంచంలో చిక్కుకుపోరు.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 166 | గురువారం | 16 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5



# నారీ శక్తి వందనం

## నేడే మూడు బిల్లులు

నారీ శక్తి వందన అమలే లక్ష్యం

2034 కాదు.. 2029 ఎన్నికలకే ఈ చట్టం అమలుకు నిర్ణయం

3 రోజులు.. 3 కీలక బిల్లులు

నేటి నుంచి పార్లమెంటు భేటీ

04

### సీట్ల పెంపుపై గరంగరం!

మహిళా రిజర్వేషన్, డీ లిమిటేషన్ బిల్లులపై దూకుడుగా ముందుకెళ్తున్న ఎన్డీయే ప్రభుత్వం

డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు



# అడ్డుకొని తీరుతాం

వ్యతిరేకంగా ఓటేయాలని ఇండియా కూటమి నిర్ణయం

04

మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని, కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తెలిపారు.

# మా కులగణన

# బీసీలు @ 56.36%

ఇందులో ముస్లిం బీసీలు 10.08 శాతం

ఎస్సీలు 17.43, ఎస్టీలు 10.45, ఓసీలు 15.79 శాతం

## తెలంగాణలో కులాల వివరాలన్నింటినీ ఎట్టకేలకు బహిర్గతం



ఓసీల్లో జనాభా పరంగా రెడ్లదే అగ్రస్థానం

భూములూ అత్యధికంగా వారి చేతిలోనే

తర్వాతి స్థానాల్లో యాదవ, లంబాడ, ముదిరాజ్, మాదిగ, మున్నూరు కాపు

బీసీల్లో 56 కులాల మధ్య అసమానతలు

బీసీల్లో కొన్ని వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా ఓసీలతో సమాన స్థాయిలో..

అన్ని కులాల్లో కులాంతర వివాహాల జోరు

కులం పేరు వెల్లడించని ఓసీలు 12 లక్షలు

కులగణన వివరాలు ప్రకటించిన ప్రభుత్వం

వివరాలన్నీ ప్రజలకు అందుబాటులో..

పార్లమెంటులో జర్చ జరగాలి: పొన్నం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో కులాల వివరాలన్నింటినీ రేవంత్ సర్కారు ఎట్టకేలకు బహిర్గతం చేసింది. గతేడాది ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో.. తెలంగాణ ప్రభుత్వం బుధవారం రాత్రి హడావుడిగా రాష్ట్రంలో ప్రతి కులం, జనాభా ఎంతో స్పష్టంగా తెలిపే సమాచారాన్ని వెల్లడించింది. కులగణనలో సేకరించిన ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ రంగాల్లో ఏ కులం ఏ స్థానంలో ఉందో స్పష్టం చేసే గణాంకాలను ప్రజల ముందు ఉంచింది. స్థూలంగా చూస్తే... రాష్ట్రవ్యాప్తంగా మొత్తం జనాభాలో బీసీలు 56.33 శాతం ఉన్నారు. ఇందులో 10.08 శాతం వెనకబడిన ముస్లింలు ఉన్నారు. ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45, ఓసీలు 15.79 శాతం ఉన్నట్లు తెలిపింది. ఓసీల్లో జనాభా పరంగా రెడ్లదే అగ్రస్థానం. ఓసీల్లో వారు 30.47 శాతం

మిగతా 2 లో

## కుల సమాఖ్యలకు


# చైర్మన్ల ఖరారు



17 కులాల అభివృద్ధికి సంబంధించిన కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు నియామకం

రెండు రోజుల్లో వెలువడనున్న ఉత్తర్వులు!..

సీఎం రేవంత్ రెడ్డితో మహేశ్ గౌడ్, మీనాక్షి భేటీ



# తుదిదశకు యుద్ధం

చమురు ధరలు భారీగా తగ్గుతాయి.. హోర్ముజ్‌ను శాశ్వతంగా తెరిచి ఉంచుతాం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

ఇరాన్‌తో రెండో దఫా చర్చలకు అమెరికా రెండు షరతులు

03

## దేశానికి రోల్ మోడల్ గా

# తెలంగాణ

ఇక్కడ పుట్టడం అదృష్టమని భావించేలా పాలన.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పాలనను గాలికొదిలేసిన బీఆర్ఎస్

లక్ష కోట్ల కమీషన్ కోసమే కాళేశ్వరం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులు, పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్టు ప్రారంభం

02



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశంలో తెలంగాణ మోడల్‌గా నిలుస్తోందని, ఇక్కడ పుట్టడం, పెరగడం అదృష్టమని ప్రతీ బిడ్డ, ప్రతీ కుటుంబం అనుకునేలా భరోసా కల్పిస్తూ ఇందిరమ్మ ప్రజాపాలన సాగుతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.




# మీ సేవా కేంద్రాలపై ఏసీబీ మెరుపు దాడులు

నిర్ణీత రుసుములకంటే అదనంగావసూళ్లు

పలు అక్రమాలు గుర్తించిన ఏసీబీ అధికారులు

02

# తగ్గిస్తే దక్షిణాది తడాఖా చూపిస్తాం

మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడిపెట్టొద్దు

రేవంత్ హైబ్రిడ్ సీఎం.. ఆయన పాలనా అలాగే ఉంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ విమర్శలు

నియోజకవర్గాల పునర్విభజన నెపంతో దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్ల శాతాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తే తీవ్ర తిరుగుబాటు తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్వ్యభజనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు.



03

# మా కులగణన బీసీలు @ 56.36%

మొదటి పేజీ తరువాయి

ఉన్నారు. తర్వాతి స్థానంలో ఓసీ ముస్లింలు 11.08 ఉండగా.. వైశ్యులు 9.07 శాతం, కమ్మవారు 6.56 శాతం ఉన్నారు. బ్రాహ్మణులు 5.98 శాతం, వెలమలు 2.56 శాతం ఉన్నారు. కాగా, కులం పేరు వెల్లడించనివారు ఓసీల్లో 21.49 శాతం ఉ ఒడటం విశేషం. వీరు మొత్తంగా 12 లక్షల పైచిలుకు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. విద్య, ఉద్యోగాలు, భూములు, ఇళ్లు, కార్లు, ఇలాంటి వాటిలో అగ్రకులాల వారే ముందున్నారు. వీరిలో భూములు అత్యధికంగా రెడ్ల చేతిలో ఉన్నాయి. ఆ తరువాత వరుసగా యాదవ, లంబాడ, ముదిరాజ్, మాదిగ, మున్నూరుకాపులు అత్యధిక భూములు కలిగి ఉన్నారు.



## 56 ప్రధాన కులాల మధ్య భారీ అసమానతలు..

వెనుకబాటుతనం పరంగా రాష్ట్రంలోని 56 ప్రధాన కులాల మధ్య భారీ అసమానతలు ఉన్నాయి. బీసీల్లోని కొన్ని వర్గాలైతే సామాజికంగా, ఆర్థికంగా ఓసీ వర్గాలతో సమాన స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్ర వెనుకబాటుతనం సగటుతో పోల్చితే ఎస్సీ క్రైస్తవులు, కంసాలీలు మెరుగైన స్థాయిలో ఉన్నారు. కాగా, కులాంతర వివాహాలు చేసుకుంటున్నవారు అన్ని కులాల్లోనూ పెరుగుతున్నారు. ఈ వివరాలన్నిటినీ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం విడుదల చేశారు. ప్రజలు ఈ వివరాలను 'డీఈఎస్ తెలంగాణ డాట్ జీవోవీ డాట్ ఇన్' నుంచి పొందవచ్చని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయడం అసాధ్యమని గతంలో మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రకటించిందని, తెలంగాణ ప్రభుత్వం చేసి చూపించిన తర్వాత ఇప్పుడు దేశవ్యాప్త కులగణనకు అయిష్టంగానైనా సిద్ధమైందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున.. తెలంగాణ కులగణనపై పార్లమెంటులో చర్చ జరగాలని ఈ వివరాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని మంత్రి పొన్నం తెలిపారు.

### అత్యధిక జనాభా ఉన్న కులాలు

కులం – జనాభా (శాతం)
మాదిగ 36,57,551 (10.3శాతం)
ముదిరాజ్ 26,39,027 (7.4శాతం)
లంబాడీ/బంజారా 24,04,056 (6.8శాతం)
యాదవ 20,18,725 (5.7శాతం)
రెడ్డి 17,10,244 (4.8శాతం)
గౌడ 16,30,187 (4.6శాతం)
మాల 14,71,514 (4.1శాతం)
మున్నూరుకాపు 13,75,018 (3.9శాతం)
పద్మశాలి 11,82,252 (3.3శాతం)

వర్గాల వారీగా మొత్తం జనాభా

| విభాగం | జనాభా | శాతం |
|---|---|---|
| ఎస్సీ | 61,84,319 | 17.43 |
| ఎస్టీ | 37,05,929 | 10.45 |
| బీసీ (ముస్లిం మినహా) | 1,64,09,179 | 46.25 |
| ముస్లిం మైనార్టీ (బీసీ) | 35,76,588 | 10.08 |
| ముస్లిం మైనార్టీ (ఓసీ) | 8,80,424 | 2.48 |
| ముస్లిం మైనార్టీ (మొత్తం) | 44,57,012 | 12.56 |
| ఓసీ (ముస్లిం మైనార్టీ) | 8,80,424 | 2.48 |
| ఇతర ఓసీలు | 47,21,115 | 13.31 |
| మొత్తం ఓసీలు | 56,01,539 | 15.79 |

# కుల సమాఖ్యలకు చైర్మన్ల ఖరారు

**17 కులాల అభివృద్ధికి సంబంధించిన కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు నియామకం**

**రెండు రోజుల్లో వెలువడనున్న ఉత్తర్వులు!.. సీఎం రేవంత్ రెడ్డితో మహేశ్ గౌడ్, మీనాక్షి భేటీ**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** బ్రాహ్మణ, కమ్మ, రజక తదితర 17 కులాల అభివృద్ధికి సంబంధించిన కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు చైర్మన్ల నియామకం ఖరారైంది. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్‌ల భేటీలో ఈ నియామకాలు ఖరారయ్యాయి. చైర్మన్లకు సంబంధించి రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల కానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ నిర్మాణం, నామినేటెడ్ పదవులు, ఇతర అంశాలపైనా చర్చించేందుకు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ భేటీ అయ్యారు. దాదాపు నాలుగు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. పార్టీ నిర్మాణం, నామినేటెడ్ పదవుల అంశాలపైనా ఈ భేటీలో చర్చించారు. వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా ఉన్న వారి పనితీరునూ సమీక్షించారు. పనితీరు బాగాలేని వారిని, డీసీసీ అధ్యక్షులు.. ఇతర పదవుల్లో ఉన్నవారిని తొలగించి కొత్తవారిని నియమించాలన్నదానిపై సమీక్షించారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపైనా చర్చించారు. ముఖ్యంగా టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రచార కమిటీ చైర్మన్, కోశాధికారి తదితర నియామకాలపైన సమీక్షిం చారు. రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మహిళ వర్గాల నుంచి కార్యనిర్వాహక అధ్యక్షులను నియమించా లనుకు న్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులతో పాటుగా ప్రచార కమిటీ చైర్మన్, కోశాధికారి, ఇతర పదవు ల్లో నియామకాలకు సంబంధించి పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. ఆమోదం కోసం అధిష్ఠానానికి పంపాలని నిర్ణయించారు. నియో జకవర్గ పునర్ విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు, అందులో భాగంగా తెలంగాణకు అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి కార్యాచరణ తీసుకోవా లన్న దానిపైనా నేతలు చర్చించుకున్నారు. ఇటీవలి కాలంలో పలువురు మంత్రు లపై వచ్చిన అవినీతి ఆరోపణలపైనా సీఎం రేవంత్‌రెడ్డి, మీనా క్షీ నటరాజన్‌లు సమీక్ష చేసిన ట్లు సమాచారం. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ, పార్టీ ప్రక్షాళనకు మే నెలలో అధిష్ఠానం ముహూ ర్తం పెట్టిందన్న వార్తల నేపథ్యంలో సీఎం రేవంత్, మీనాక్షి, మహేశ్ గౌడ్ సుదీర్ఘంగా భేటీ అవ్వడం ఆసక్తికరంగా మారింది.

# దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

**ఇక్కడ పుట్టడం అదృష్టమని భావించేలా పాలన..**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**పాలనను గాలికొదిలేసిన బీఆర్ఎస్**

**లక్ష కోట్ల కమీషన్ కోసమే కాళేశ్వరం**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

**ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులు, పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్టు ప్రారంభం**



**ప్రజా దీవెన, సత్తుపల్లి :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశంలో తెలంగాణ మోడల్‌గా నిలుస్తోందని, ఇక్కడ పుట్టడం, పెరగడం అదృష్టమని ప్రతీ బిడ్డ, ప్రతీ కుటుంబం అనుకునేలా భరోసా కల్పిస్తూ ఇందిరమ్మ ప్రజాపాలన సాగుతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, నిధులు కేటాయిస్తోందని చెప్పారు. బుధవారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి ఆయన ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పెనుబల్లి మండలం బ్రహ్మళకుంట సమీపంలోని పులిగుండాల వద్ద ఎకో టూరిజం ప్రాజెక్టును ప్రారంభించారు. సత్తుపల్లిలో జరిగిన సభలో, పులిగుండాల వద్ద ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ఒక్క ఏడాదిలోనే 14 వేల సూపర్ స్పెషాలిటీ బెడ్స్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. రాష్ట్రంలో పేదలు కార్పొరేట్ స్థాయిలో పోటీ పడేలా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామన్నారు. వీటితో పాటు ప్రతీ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరుచేస్తామన్నారు. పులిగుండాలను దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. కాటేజీల నిర్మాణానికి సీఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లు మంజూరు చేస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ పదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలేశారని మంత్రి పొంగులేటి విమర్శించారు. తమకు ఇళ్లు మంజూరు చేయాలని పేదలు ఎంత ప్రాధేయపడినా నాడు ఆ దొరలకు కనికరం కలగలేదని, కానీ కమీషన్లు వస్తాయని రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని మండిపడ్డారు. గత పాలకులు విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, అసంపూర్తిగా ఉన్న ఆస్పత్రులను తమ ప్రభుత్వం పూర్తి చేసి వినియోగంలోకి తెస్తోందన్నారు. ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, డ జారె ఆదినారాయణ, పీసీసీఎఫ్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాలపై ఏసీబీ మెరుపు దాడులు

**నిర్ణీత రుసుములకంటే అదనంగావసూళ్లు**

**పలు అక్రమాలు గుర్తించిన ఏసీబీ అధికారులు**

మీ సేవా కేంద్రాల్లో నిర్దేశించిన రుసుము కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) స్పందించింది. పలు మీసేవా కేంద్రాలపై బుధవారం దాడులు నిర్వహించింది. హైదరాబాద్‌లోని అంబర్‌పేట, అల్వాల్, ఖైరతాబాద్, అమీర్‌పేట, నారాయణగూడ, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని మీ సేవా కేంద్రాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఈ క్రమంలో మీ సేవా కేంద్రాల నిర్వాహకులు సిబ్బంది, దళారులను అడ్డం పెట్టుకుని వినియోగదారుల నుంచి అక్రమంగా డబ్బు కొల్లగొడుతున్నట్టు నిర్ధారించారు. ధ్రువీకరణ పత్రాల కోసం ప్రభుత్వం నిర్ణయించిన రుసుముకన్నా ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తున్నట్టు తేల్చారు. అల్వాల్ మీ సేవా కేంద్రంలో రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు మీ సేవ ద్వారా నేరుగా అందాల్సిన సేవలను దళారుల ద్వారా అందిస్తూ.. అందినకాడికి దండుకుంటున్నట్లు ఈ తనిఖీల్లో వెల్లడయ్యిందని ఆయన చెప్పారు. కుల, ఆదాయ, అఫిడవిట్‌లపై లబ్ధిదారుల పేర్లు రాయకుండానే సదరు అధికారులు సంతకం చేసిన సర్టిఫికెట్లు దాదాపు 70కి పైగా ఈ మీ సేవా కేంద్రం సమీపంలో ఉన్న ఫొటో కాపీ సెంటర్ వద్ద లభ్యమయ్యాయని చెప్పారు. అలాగే అంబర్‌పేట పోలీసుస్టేషన్ ఎదురుగా ఉన్న మీ సేవా కేంద్రాన్ని ఏసీబీ ఏసీపీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని మీ సేవా కేంద్రాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ కె.సుదర్శన్ ఆధ్వర్యంలో సీఐలు రమేష్, వెంకటేష్ తనిఖీ చేశారు. నిర్ణీత రుసుముకంటే ప్రతి షీట్‌కు రూ.10 ఎక్కువగా ఈ మీ సేవా కేంద్రం నిర్వాహకులు వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారని గుర్తించినట్లు తెలిపారు.

# మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

**యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం**

**రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం**

**లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు**

**మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మే- రకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూ- ర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# కరీంనగర్ జిల్లాలో ఏసీబీ దాడులు, మున్సిపల్ ఏఈ అరెస్ట్



**ప్రజా దీవెన కరీంనగర్:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నగరంలో అవి నీతి నిరోధక శాఖ అధికారులు మె రుపు దాడులు నిర్వహించారు. దీంతో అధికారులు అవినీతిపై ని ర్వహించిన మరో స్మార్ట్ ఆపరేషన్ విజయవంతమైంది. డిజిటల్ స ర్వైలెన్స్, సీక్రెట్ ట్రాకింగ్ టెక్నాల జీల సహాయంతో పురపాలక ప రిపాలన శాఖకు చెందిన సహాయ ఇంజనీరు నుసుమ్ సుధాకర్ రెడ్డి ని ఏసీబీ అధికారులు అవినీతి వ లలో విసిరి పట్టుకున్నారు. కరీంనగర్ ఏసీబీ యూనిట్ ప్రత్యేక బృందం ముందస్తు సమాచారం ఆ ధారంగా హై-ప్రెసిషన్ ఆపరేషన్ ని ర్వహించింది. హుజురాబాద్ ఆర్ టిసి డిపో కూడలి వద్ద రూ.50 వే లు లంచం స్వీకరిస్తున్న క్షణంలోనే నిందితుడిని రెడ్-హ్యాండెడ్‌గా ప ట్టుకున్నారు. ఈ లంచం నగరంలో జరుగుతున్న "స్మార్ట్ రైన్‌వాటర్ డ్రైనేజ్ ప్రాజెక్ట్" పనులకు సంబంధించి ముఖ్యంగా డిజిటల్ కొలతల పుస్తకంలో న మోదు చేయడం మరియు తుది బిల్లు ప్రాసెసింగ్ వేగవంతం చేయ డం కోసం డిమాండ్ చేయబడి న ట్లు అధికారులు వెల్లడించారు. వి చారణలో నిందిత అధికారి తన అ ధికారాన్ని దుర్వినియోగం చేసి, ని బంధనలను పక్కన పెట్టి అక్రమ లాభం పొందడానికి ప్రయత్నించిన ట్లు తేటతెల్లమయ్యింది. అతని సూచనల మేరకు దాచిన లంచం సొమ్మును కూడా అధికారులు స్వా ధీనం చేసుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని ్రాజు ఽాజ దీ ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా కేసు అడ్వాన్స్‌డ్ ఇన్వెస్టిగేషన్ దశలోకి ప్రవేశించిం ది. ఫిర్యాదుదారుడి వివరాలు అ త్యాధునిక డేటా ప్రైవసీ ప్రమాణా ల ప్రకారం గోప్యంగా ఉంచబడ్డా యని ఏసీబీ అధికారులు తెలిపా రు. ప్రజలు అవినీతి డిమాండ్లు ఎ దు రైతే, వెంటనే్ాజదీని సంప్రదించా లని ఏసీబీ అధికారులు కోరుతు న్నారు. టోల్ ఫ్రీ1064, వాట్సాప్ 9440446106 నెంబర్ లో కానీ, సోషల్ మీడియా పరంగా Faceb ook , X (@Telangana ACB) వేదికల్లో సమాచారం అందజేయవ చ్చని వివరాలు గోప్యంగా ఉంచబ డుతాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# తగ్గిస్తే దక్షిణాది తడాఖా చూపిస్తాం

## మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడిపెట్టొద్దు

## రేవంత్ హైబ్రిడ్ సీఎం.. ఆయన పాలనా అలాగే ఉంది

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నియోజకవర్గాల పునర్విభజన నెపంతో దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్ల శాతాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తే తీవ్ర తిరుగుబాటు తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్వభజనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేటీఆర్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై మూడేళ్లుగా బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉందని తెలిపారు. లోక్‌సభ, శాసనసభ సీట్ల పెంపుపై కేంద్రం చెప్పింది ఒకటి చేస్తున్నది మరొకటని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని.. అయితే, దానిని నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడం సరికాదన్నారు. 'చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయండి. లోక్‌సభలో 543సీట్లున్నాయి. అక్కడ మహిళా రిజర్వేషన్లను వర్తింపజేయండి. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడా అమలు చేయండి. సీట్ల పెంపు, పునర్విభజనతో ముడిపెట్టి ఎందుకు అయోమయాన్ని సృష్టిస్తున్నారు?' అని కేంద్రాన్నినిలదీశారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న 24 శాతం ప్రాతినిధ్యాన్ని అలాగే కొనసాగించాలని, ఒక్క శాతం కూడా తగ్గేందుకు తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి హైబ్రిడ్ ముఖ్యమంత్రి అని, ఆయన ఉదయం కాంగ్రెస్ ప్రతినిధిగా ఉంటూ సాయంత్రానికి బీజేపీతో కలిసిపోతున్నారని ఆరోపించారు. రేవంత్ పాలనలోనూ ఇదే హైబ్రిడ్ విధానం కనిపిస్తోందని, నిలకడలేని వైఖరితో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఎవరినీ సంప్రదించకుండా జీహెచ్ఎంసీని విభజించిన రేవంత్.. ఇతరులకు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# వారసత్వ కట్టడాలను పరిరక్షించాలి

## పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

## కుతుబ్‌షాహి టూంబ్స్ తదితర కట్టడాలను పరిశీలించిన జూపల్లి



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కుతుబ్ షాహీ టూంబ్స్ లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లో జరుగుతున్న పనులను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియంను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. కేసు పూర్వాపరాలను గురించి వివరించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి, మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హౌస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెన–ంవెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు. తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోనుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియం ను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని పురావస్తు , అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు. ÷లంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాలల అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

## యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే

## డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం

## మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

## రేవంత్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఏప్రిల్15 :** తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదన చేస్తున్నారని వెంటనే దీనిని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు.

# పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూసేకరణ

## ఆందోళనకు దిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వికారాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్టు చేశారు. పరిగిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల భూములను బలవంతంగా సేకరిస్తున్నారని ఆరోపిస్తూ ఉదయం నుంచి కవిత ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే రైతులతో కలిసి వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వం పారిశ్రామికీకరణ ముసుగులో రైతుల పొట్ట కొడుతోందని ఆమె ఆరోపించారు. భూసేకరణ ఆపకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. తక్షణమే భూసేకరణ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు రైతులకు సంఘీభావం తెలిపాయి.





# రాజకీయాల్లో మహిళల పాత్ర మరింత పెరగాలి

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

## మహిళా బిల్లుకు మద్దతుగా భారీ స్కూటీ ర్యాలీ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర రాజకీయాల్లో మహిళల పాత్ర మరింత పెరగాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం(మహిళా రిజర్వేషన్ బిల్లు)కు మద్దతుగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి నేతృత్వంలో నారాయణగూడ కేఎంఐటీ కాలేజీ నుంచి అసెంబ్లీ వరకు భారీ స్కూటీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ ఈ బిల్లు ద్వారా మహిళలకు గౌరవప్రదమైన స్థానం లభిస్తుందన్నారు. ర్యాలీలో హిమాయత్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జి.మాధవి, మహిళా మోర్చా కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరో కొత్త జీసీసీ

## 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు

## వర్చువల్‌గా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మరో కొత్త జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటైంది. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే వెల్త్ మేనేజ్‌మెంట్ దిగ్గజం, ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఒకటైన ఎల్‌పీఎల్ ఫైనాన్షియల్ సంస్థ బుధవారం హైదరాబాద్ నానక్‌రాంగూడలోని ప్రెస్టీజ్ స్కై టెక్‌లో 3 లక్షల చ.అడుగుల్లో తన జీసీసీని లాంఛనంగా ప్రారంభించింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌పీఎల్ ఫైనాన్షియల్ తమ జీసీసీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. 'ఇవాళ ఏర్పాటైంది కేవలం మరొక కొత్త జీసీసీ మాత్రమే కాదు.. హైదరాబాద్‌పై పారిశ్రామికవేత్తలకున్న నమ్మకం కూడా' అని చెప్పారు. 'మీరు మీ కంపెనీని విస్తరించండి.. మా రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెట్టండి' అని పిలుపునిచ్చారు. ప్రపంచమంతా హైదరాబాద్ వైపే చూస్తోందన్నారు.

# సీఎం రేవంత్ తప్పుదారి పట్టిస్తున్నారు

## రాజ్యాంగబద్ధంగానే పునర్విభజన ప్రక్రియ

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, అసలు ఈ ప్రక్రియపై ఆయనకు అవగాహన లేదని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ అనేది ఆర్టికల్ 82, 170 ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగే జనాభా లెక్కల ఆధారంగా చేపట్టే ప్రక్రియ అని వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీలిమిటేషన్ చేపట్టేందుకు భారత ఎన్నికల సంఘంతో కేంద్ర ప్రభుత్వం సంప్రదించి.. కమిషన్‌ను నియమిస్తుందని తెలిపారు. ఇదంతా రాజ్యాంగబద్ధంగా జరుగుతుందన్నారు. 1962లో ఉమ్మడి ఏపీలో 43 స్థానాలు ఉండగా, 1972లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన డీలిమిటేషన్ వల్ల ఒక స్థానం తగ్గి 42కు చేరాయన్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన పునర్విభజన వల్లనే తెలుగు రాష్ట్రాలకు అన్యాయం జరిగిందన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 50శాతానికి పైగా సీట్లు పెంచి పార్లమెంట్ స్థానాలను 850కి చేర్చడం ద్వారా సామాజిక న్యాయం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదిస్తున్న హైబ్రిడ్ పాలసీ, జీఎస్‌డీపీలకు రాజ్యాంగబద్ధత లేదన్నారు. జీఎస్‌డీపీ అంటే గాంధీస్ డీలిమిటేషన్ ప్రొసీజర్ అని వ్యాఖ్యానించారు. బీజేపీ నమూనా వల్లనే దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం దక్షిణాదిలోని 129 ఎంపీ స్థానాలు 198కి పెరుగుతాయన్నారు. సీటు కాపాడుకునేందుకు రేవంత్ చేసే ఆర్.టి.జీ.ఎస్(రేవంత్ టు గాంధీ సెటిల్మెంట్) రాజకీయం బీజేపీలో ఉండదన్నారు. డీలిమిటేషన్‌పై ఏ వేదిక మీదైనా చర్చకు సిద్ధమని అన్నారు.

# నారీ శక్తి వందనం

## నారీ శక్తి వందన అమలే లక్ష్యం
## 2034 కాదు.. 2029 ఎన్నికలకే ఈ చట్టం అమలుకు నిర్ణయం
## 3 రోజులు.. 3 కీలక బిల్లులు
## నేటి నుంచి పార్లమెంటు భేటీ



చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను సాధ్యమైనంత వేగంగా అమలు చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా కొలువుదీరనున్నాయి. ఈ మూడు రోజుల్లో మూడు కీలక అంశాలపై చర్చించనున్నారు. సాధ్యమైనంత వేగంగా కోటా అమలు చేయడమే ఈ ప్రత్యేక భేటీ లక్ష్యమని కేంద్రం తెలిపింది. 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలని నిర్ణయించింది. రాజ్యాంగంలోని 106వ రాజ్యాంగ సవరణ కింద తీసుకువచ్చిన 'నారీ శక్తివందన అధినియం' వాస్తవానికి 2023, సెప్టెంబరులోనే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఆమోదం పొందింది. 2023, సెప్టెంబరు 20న లోక్‌సభ 454 అనుకూల ఓట్లతో దీనికి ఆమోదం తెలిపింది. కేవలం ఇద్దరు సభ్యులు మాత్రమే వ్యతిరేకించారు. రాజ్యసభలో అయితే.. 214 మంది సభ్యులు అదే ఏడాది సెప్టెంబరు 21న ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం.. సెప్టెంబరు 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకంతో ఈ బిల్లు చట్టంగా మారింది. దీని ప్రకారం.. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అందివచ్చింది. అయితే.. ఈ చట్టం అమలుకు కొన్ని నిబంధనలు ఏర్పరిచారు. వీటి ప్రకారం.. 2034 నుంచి ఇది అమల్లోకి వస్తుంది. అదేసమయంలో కొత్తగా జనాభా లెక్కలను అనుసరించే ఈ రిజర్వేషన్‌ను అమలు చేయాలని చట్టంలో పేర్కొన్నారు. దీంతో మహిళా రిజర్వేషన్ అమలు కోసం సుదీర్ఘకాలం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023లో చేసిన చట్టంలో పేర్కొన్న నిబంధనలను సవరించి.. 2029 ఎన్నికల నుంచే మహిళలకు కోటా ఫలాలు అందించే ప్రధాన లక్ష్యంగా గురువారం నుంచి 3రోజుల పాటు పార్లమెంటును సమావేశపరుస్తున్నారు. తద్వారా గత చట్టంలోని 3రాజ్యాంగపరమైన నిబంధలను సవరించి.. కోటా అమలుకు ఉన్న అడ్డంకులను అధిగమించాలని కేంద్రం భావిస్తోంది.

### సీట్ల పెంపుపై గరంగరం!

**డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు**

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై పార్లమెంటులో వాడీవేడీ చర్చలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో సీట్ల పెంపు, మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు మోదీ ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేయగా.. వాటిని వ్యతిరేకిస్తూ తీవ్రస్థాయిలో నిరసనలు తెలిపేందుకు కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్షాలు సిద్ధమయ్యాయి. మరోవైపు మహిళా రిజర్వేషన్లలో కూడా ఓబీసీ కోటా ఉండాలని.. 2011 లెక్కల ప్రకారం డీలిమిటేషన్‌ను అంగీకరించే ప్రసక్తే లేదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎస్సీ, ఓబీసీ విభాగాలు గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు సిద్ధమవుతున్నాయి. గురువారం పార్లమెంటులో మూడు బిల్లులను ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. మహిళలకు రిజర్వేషన్ కల్పించి, లోక్‌సభ సీట్లను 850కు పెంచేందుకు 131వ రాజ్యాంగ సవరణ బిల్లుతోపాటు.. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన చట్టసభల్లో సీట్లను పెంచడం కోసం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు ఉద్దేశించిన డీలిమిటేషన్ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రవేశపెడుతుండగా.. కేంద్ర పాలిత ప్రాంతాల్లో సీట్లను పెంచేందుకు ఉద్దేశించిన కేంద్ర పాలిత ప్రాంతాల చట్టం సవరణ బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశ పెట్టనున్నారు.

**ప్రతిపక్షాలను చీల్చేందుకు వ్యూహాలు!**

లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి అవసరమైన మేర ఎన్డీయే ప్రభుత్వానికి బలం లేదు. దీనితో బిల్లుల ఆమోదం కోసం ప్రతిపక్షాన్ని చీల్చేందుకు మోదీ ప్రభుత్వం వ్యూహం పన్నుతోందనే చర్చ జరుగుతోంది. తాము ఇప్పటికే ప్రతిపక్షాలతో మాట్లాడామని, పలు పార్టీలు మద్దతుపై సుముఖత వ్యక్తం చేశాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజు తెలిపారు. ప్రధాని మోదీ కూడా పార్లమెంట్‌లో పార్టీల ఫ్లోర్ లీడర్లకు లేఖ రాశారు. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్‌తో బీజేపీ అగ్రనేతలు స్వయంగా మాట్లాడినట్టు సమాచారం. ఇక శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ మద్దతు కోసమూ బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. ఏదోరకంగా ప్రతిపక్షాలను చీల్చి మద్దతు సంపాదించడం.. లేదా కొందరు సభ్యులు గైర్హాజరయ్యేలా చేసి బిల్లుల ఆమోదానికి అవసరమైన ఓట్ల సంఖ్యను తగ్గించడం దిశగా వ్యూహాన్ని అమలు చేస్తున్నట్టు చెబుతున్నారు.

### దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

**నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం**


**తమిళనాడు సిఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు**

**నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు**

**చెన్నై,ఏప్రిల్15 :** దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

# తుదిదశకు యుద్ధం

## చమురు ధరలు భారీగా తగ్గుతాయి.. హోర్ముజ్‌ను శాశ్వతంగా తెరిచి ఉంచుతాం
## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి
## ఇరాన్‌తో రెండో దఫా చర్చలకు అమెరికా రెండు షరతులు



**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** ఇరాన్‌తో యుద్ధం దాదాపు ముగింపు దశకు వచ్చిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. సైనిక చర్య ద్వారా ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా నిరోధించగలిగామని చెప్పారు. ఫాక్స్‌న్యూస్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఇరాన్ యుద్ధంపై మాట్లాడారు. 'యుద్ధం ముగింపు దశకు వచ్చిందనే అనుకుంటున్నా. ఇరాన్‌పై మేము దాడి చేయకపోయి ఉంటే.. ఇప్పుడు మీరు ఇరాన్‌ను అణ్వాయుధాలు గల దేశంగా చూసేవారు. వాళ్ల వద్ద అణ్వాయుధం గనుక ఉంటే.. అందరూ వారిని సర్ అని పిలుస్తూ భయపడాల్సి వచ్చేది' అని పేర్కొన్నారు. ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేయలేదని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తనకు లేఖ రాశారని ట్రంప్ చెప్పారు. హోర్ముజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. దానివల్ల చైనా అధికంగా సంతోషిస్తుందని, ప్రపంచమంతటికీ గొప్ప మేలు జరుగుతుందని అన్నారు. యుద్ధం ముగిసిన తర్వాత చమురు ధరలు భారీగా తగ్గుతాయని తెలిపారు. నాటో కూటమిపై ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ కూటమి తమకు గతంలో సాయపడలేదని, భవిష్యత్తులోనూ ఎలాంటి సాయం చేయబోదని అన్నారు. యుద్ధం ముగింపు దశకు వచ్చిందని ట్రంప్ ప్రకటించగా, పశ్చిమాసియాకు మరో 10 వేల మంది సైనికులను పంపుతున్నట్లు ఆ దేశ అధికారులు తెలపటం గమనార్హం. యుద్ధం ముగింపునకు ఇస్లామాబాద్‌లో త్వరలో రెండో దఫా చర్చలు జరిగే అవకాశం ఉందని ట్రంప్ మంగళవారం వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, ఈ చర్చల కోసం అమెరికా రెండు షరతులు పెట్టినట్లు ఇజ్రాయెల్ మీడియా తెలిపింది. చర్చలు ప్రారంభం కావాలంటే ఇరాన్ ముందుగా హోర్ముజ్‌ను పూర్తిగా తెరవాలని మధ్యవర్తుల ద్వారా సమాచారం ఇచ్చినట్లు పేర్కొంది. చర్చలకు ఇరాన్ రాజకీయ ప్రతినిధులే రావాలని, వారు ఐఆర్‌జీసీ నుంచి శాంతి ఒప్పందంపై సంతకం చేసేందుకు పూర్తి అధికారాలు పొంది రావాలని మరో షరతు పెట్టినట్లు తెలిపింది. మరోవైపు మొదటి దఫా చర్చలు విఫలమైనప్పటికీ ఇరాన్- అమెరికా మధ్య కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరికొంత కాలం పొడిగించేందుకు చర్చల మధ్యవర్తులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్, అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి మొహిసిన్ నఖ్వీ బృందం చర్చల కోసం బుధవారం ఇరాన్ చేరుకుంది.

**హోర్ముజ్‌ను దాటిన 20 నౌకలు?**

హోర్ముజ్ జలసంధిని అమెరికా నౌకాదళం దిగ్బంధించినా కొన్ని నౌకలు రాకపోకలు సాగిస్తున్నాయని సెంట్‌కామ్ సంస్థ నివేదికను ఉటంకిస్తూ అమెరికా మీడియా తెలిపింది. జలసంధి గుండా ఒక్క నౌకను కూడా వెళ్లనివ్వలేదని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించగా, దిగ్బంధం తర్వాత మొదటి 24 గంటల్లోనే 20 నౌకలు వెళ్లాయని వాల్‌స్ట్రీట్ జర్నల్ వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్ నౌకలు తప్ప మిగతావాటిని వదిలేస్తున్నారని పేర్కొంది. అమెరికా ఆంక్షలున్న రిచ్ స్టేరీ చమురు నౌక జలసంధిని దాటేందుకు ప్రయత్నించగా అమెరికా నేవీ దానిని తిప్పి పంపింది. కాగా, భారతీయ ఎల్పీజీ ట్యాంకర్ జగ్ విక్రమ్ 20,400 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో బుధవారం గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు చేరింది. మరోవైపు దిగ్బంధనాన్ని ఆపకపోతే పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్రం, ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకల రాకపోకలను పూర్తిగా అడ్డుకుంటామని ఇరాన్ జాయింట్ మిలిటరీ కమాండ్ కమాండర్ అలీ అబ్దుల్లాహీ హెచ్చరించారు. ఇదిలా ఉండగా వాషింగ్టన్‌లో తమ విదేశాంగ మంత్రి మార్కో రుబియో సమక్షంలో ఇజ్రాయెల్, లెబనాన్ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల్లో కీలక ముందడుగు పడిందని అమెరికా అధికారులు తెలిపారు. ఈ రెండు దేశాలు ప్రత్యక్షంగా చర్చలు జరిపేందుకు అంగీకరించాయని వెల్లడించారు.

**యుద్ధంతో మాకేం లాభం లేదు**

ఇరాన్‌తో యుద్ధం తమకు ఏ విధంగానూ లాభదాయకం కాదని ఎక్కువమంది అమెరికా ప్రజలు అభిప్రాయపడుతున్నట్లు సర్వేలో వెల్లడైంది. అధ్యక్షుడు ట్రంప్ సొంతపార్టీ రిపబ్లికన్ సభ్యుల్లోనే 24 శాతం మంది యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఇప్సోస్, రాయిటర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఈ సర్వేలో తేలింది. మొత్తంగా సర్వేలో పాల్గొన్నవారిలో 51 శాతం మంది ఈ యుద్ధంతో తమకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, పైగా అధిక దరల భారం మోయాల్సి వస్తుందని తెలిపారు.

# అడ్డుకొని తీరుతాం

**వ్యతిరేకంగా ఓటేయాలని ఇండియా కూటమి నిర్ణయం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 :** మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని, కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తెలిపారు. రిజర్వేషన్ బిల్లును నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ధ్వజమెత్తారు. పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి ఇండియాకు చెందిన ఎంపీలందరమూ పార్లమెంటులో ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. బుధవారం ఢిల్లీలోని రాజాజీ మార్గ్‌లో ఉన్న ఖర్గే నివాసంలో ఇండియా కూటమి పార్టీల సమావేశం జరిగింది. ఈ భేటీలో కూటమికి చెందిన దాదాపు 20 పార్టీల నేతలు పాల్గొన్నారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టనున్న 131వ రాజ్యాంగ సవరణ (మహిళా రిజర్వేషన్), పునర్విభజన, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన బిల్లులపై అనుసరించాల్సిన వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రం ఏకపక్షంగా తీసుకొస్తున్న బిల్లులకు వ్యతిరేకంగా ఓటు వేయాలని నిర్ణయించారు. అనంతరం, కూటమి మీడియాతో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తాము మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నామని, 2010లో ఈ బిల్లు తెచ్చినప్పుడు, 2023లో రాజ్యాంగ సవరణ ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పుడు కాంగ్రెస్ మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటికీ, మహిళా బిల్లును రాజకీయ సాధనంగా వాడుకోకుండా.. అమలు చేయమనే ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అయితే, ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చిన తీరు రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని విమర్శించారు. 'అస్పష్టమైన జనాభా గణాంకాలతో, భవిష్యత్తులో జరగబోయే పునర్విభజన ప్రక్రియతో మహిళా బిల్లును ముడిపెట్టడాన్నే తప్పుబడుతున్నాం. పార్లమెంటుకు ఉండే అధికారాలను కార్యనిర్వాహక వర్గం తన గుప్పిట్లోకి తీసుకుని, రాజకీయ ప్రయోజనాల కోసం నియోజకవర్గాల సరిహద్దులను మార్చుకోవాలని చూస్తోంది. గతంలో అస్సాం, జమ్మూ-కశ్మీర్‌లలో ఇటువంటి మాయాజాలాన్ని చూశాం. అందుకే విపక్షాలన్నీ ఏకమై దీనిని అడ్డుకుంటాయి' అని ఖర్గే తెలిపారు.

**అన్యాయాన్ని చూస్తూ ఊరుకోం: రాహుల్**

కేంద్రం ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణలకు మహిళా రిజర్వేషన్లకు సంబంధం ఏమిటని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. పునర్విభజన ముసుగులో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి చేస్తున్న కుట్రగా ఈ వ్యవహారాన్ని ఆయన అభివర్ణించారు. కులగణనపై స్పష్టతనివ్వకుండా ఓబీసీ, దళిత, ఆదివాసీల వాటాను కాజేయాలని చూసినా, దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రస్తుత లోక్‌సభ బలం 543 స్థానాల ఆధారంగానే 2029 సాధారణ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. గతంలో 2024 ఎన్నికల నుంచే దీనిని అమలు చేయాలని విపక్షాలు డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఒబ్రెయిన్ ఎక్స్‌లో ఓ పోస్టులో.. లోక్‌సభలో బిల్లు పేరుతో కేంద్రప్రభుత్వం చేయనున్న స్టంట్‌ను ఓడించటానికి అన్ని ప్రయత్నాలూ చేస్తామన్నారు.

**పాల్గొన్న పలువురు నేతలు**

ఇండియా కూటమి సమావేశంలో ఖర్గే, రాహుల్ గాంధీ, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా(నేషనల్ కాన్ఫరెన్స్), సనాతన పాండే, రామశంకర్ రాజ్ భర్(సమాజ్‌వాదీ పార్టీ), టీఆర్ బాలు(డీఎంకే), సాగరిక ఘోష్(టీఎంసీ), సర్ఫరాజ్ అహ్మద్(జేఎంఎం), తేజస్వి యాదవ్, సంజయ్ యాదవ్(ఆర్‌జేడీ), సంజయ్ రౌత్(శివసేన-యూబీటీ), సుప్రియా సూలె(ఎన్‌సీపీ- శరద్ పవార్), సంజయ్ సింగ్(ఆప్), నీలోత్పల్ బసు(సీపీఎం), మహమ్మద్ బషీర్(ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్), అన్నీ రాజా(సీపీఐ), ఎన్.కే.ప్రేమ్ చంద్రన్ (రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ-ఆర్ఎస్పీ), రాజారాం సింగ్ (సీపీఐ ఎంఎల్), జోష్ కె.మణి (కేరళ కాంగ్రెస్-ఎం), ఫ్రాన్సిస్ జార్జ్ (కేరళ కాంగ్రెస్-వేరియస్ ఫంక్షన్స్), రవికుమార్ (వీసీకే), దరుల్ వైకో (డీఎండీకే), స్వతంత్ర అభ్యర్థి కపిల్ సిబాల్ హాజరయ్యారు. అఖిలేష్ వర్చువల్‌గా హాజరయ్యారు.

# రూ. 25 లక్షల కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి

**రెండోదఫా చర్చల వేళ ఇరాన్ డిమాండ్**

**టెహ్రాన్ :** అమెరికాతో రెండో సారి శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఇరాన్ కీలక డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. ఇటీవల జరిగిన యుద్ధంలో తమ దేశానికి భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, దాదాపు 270 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 25 లక్షల కోట్లు పరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. తమకు జరిగిన నష్టాలను భర్తీ చేసేందుకు ఇతర దేశాలు సహాయపడాలని ఇరాన్ కోరుకుంటోంది. యుద్ధం కారణంగా దేశంలోని మౌలిక సదుపాయాలు, గృహాలు, రవాణా వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ నష్టాన్ని దేశం ఒంటరిగా భరించడం సాధ్యం కాదని, అంతర్జాతీయ స్థాయిలో పరిహారం అవసరమని ఇరాన్ పేర్కొంది. గృహ నిర్మాణాలు, మౌలిక వసతులు ధ్వంసం అవడమే కాకుండా, చమురు, వాణిజ్య రంగాల్లో మూసివేత వల్ల నష్టాలు భారీగా ఉన్నాయని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నష్టాల అంచనా ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే నౌకలపై పన్ను విధించడం వంటి చర్యలను కూడా ఇరాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా, యుద్ధ సమయంలో ఐదు అరబ్ దేశాలు తమ భూ భాగాన్ని ఉపయోగించేందుకు అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు అనుమతి ఇచ్చాయని, ఆ దేశాలు కూడా తమకు పరిహారం చెల్లించాలని ఇరాన్ ఇప్పటికే కోరింది.

# అమెరికా ఆర్థిక వ్యవస్థలో వసలదారుల కీలక భూమిక

**ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కీలక వ్యాఖ్యలు**

**న్యూయార్క్:** అమెరికా ఆర్థికవ్యవస్థలో వలసదారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ అన్నారు. అదే సమయంలో ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠిన నియంత్రణ నూ సమర్థించారు. అమెరికా పౌరసత్వం పొందడం అంటే ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడమేనని వాన్స్ స్పష్టంచేశారు. హెచ్-1బీ వ్యవస్థలో మోసాలు జరుగుతున్నాయని భావిస్తున్నట్లు చెప్పారు. నేను భారత్ నుంచి వలస వచ్చిన కుటుంబానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాను. నాకు నా అత్తమామలంటే చాలా ఇష్టం. వారు గొప్ప వ్యక్తులు. యూఎస్‌కు వారు ఎంతో సేవ చేశారు. భారత్ నుంచి వచ్చి ఇక్కడ చదువుకొని, ఈ దేశ పౌరుడిగా మారిన మా మామగారు.. అమెరికా ప్రయోజనాల కోసమే పాటుపడ్డారని వ్యాఖ్యానించారు. భారత మూలాలున్న తన అత్తింటి కుటుంబంపై జేడీవాన్స్ ప్రశంసలు కురిపించారు. అమెరికాను సుసంపన్నం చేయడంలో, ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంలో వారు ఒక నిదర్శనంగా నిలిచారన్నారు. జార్జియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. హెచ్-1బీ వీసాలపై అమెరికాలో నివసిస్తున్నవారు గ్రీన్‌కార్డ్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సి వస్తోందంటూ భారత సంతతి వ్యక్తి ఒకరు అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులిచ్చారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. ఇరాన్‌తో చర్చల అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య ఉన్న అపనమ్మకం రాత్రికి రాత్రి పోయేది కాదని అన్నారు. ఇరాన్ ప్రతినిధులు ఒప్పందం కుదరాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లోనే ఈ సంప్రదింపులు జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఆలోపే చర్చల ద్వారా శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరుపక్షాలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# జనాభా ఆధారం గా డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్య



**ప్రజా దీవెన, నల్లగొండ:** రాష్ట్ర రాజకీయాలు, రైతు సమస్యలు, మా రుతున్న సమీకరణాలు అన్న కో ణంలో నల్లగొండ జిల్లాలో భవిష్య త్ రాజకీయాలు, అభివృద్ధి దిశల పై తెలంగాణ శాసనమండలి చైర్మ న్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవా రం నల్లగొండలో మీడియాతో చిట్ చాట్ ప్రస్తుతానికి హాట్ టాపిక్‌గా మారింది. ఆయన వ్యాఖ్యలు రా బోయే రోజుల్లో రాష్ట్రానికి ఏ మా ర్గం చూపుతాయోనన్న ఆసక్తి నెల కొంది. కేవలం జనాభా ఆధారంగా మా త్ర మే డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్ర మాదం ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. దీంతో కేంద్రం సీట్లను 50 శాతం పెంచే ఆలోచన లో ఉందని చెప్పారు. మరోవైపు, జనాభా ం జీఎస్టీ కలిపి లెక్కించా లని రాష్ట్రాలు సూచిస్తున్నాయని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలి మిటేషన్‌తో కలపకూడదని పలు రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయ ని, జమిలీ ఎన్నికలు జరిగితే దేశం రెండు విడతలుగా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని సూచించారు. తె లంగాణలో సుమారు 20 లక్షల మంది వలస కూలీలు పనిచేస్తు న్నారని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పా రు. రాజకీయాల్లో డబ్బు ప్రవాహం త గ్గించకపోతే, భవిష్యత్‌లో సామా న్యుడు పోటీ చేయడం కష్టమవు తుందని గుత్తా హెచ్చరించారు. అ ధికార పార్టీలో అసంతృప్తి సహజ మని, బిఆర్ఎస్ మళ్లీ టిఆర్ఎస్‌గా మారుతుందనే ప్రచారం జరుగు తుందని తెలిపారు. పేరు మార్పు పై ఆత్మపరిశీలన అవసరమని సూ చించారు. రైతులకు ఊరటగా ధాన్యం కొను గోళ్లలో సమస్యలు లేవని చెప్పా రు. సన్నధాన్యం సేకరణ సాఫీగా సాగుతోందని, మిల్లులను మూసివే యించే పరిస్థితి లేదని స్పష్టం చేశా రు.కేంద్రం 20 శాతం బాయిల్డ్ రైస్, 80 శాతం రారైస్ కోరుతుంటే, మి ల్లర్లు మాత్రం బాయిల్డ్ రైస్‌కే ప్రాధా న్యత ఇస్తున్నారని, వేసవిలో రా రై స్ సేకరణలో నష్టాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఏఎమ్మార్పీ కింద 4000 క్యూసెక్కు ల నీరు రావాల్సి ఉండగా ప్రస్తుతం 2400 క్యూసెక్కులు మాత్రమే వ స్తున్నాయి. సాగునీటి కాలువలను విస్తరించడం ద్వారా రైతులకు మ రింత లాభం చేకూరుతుందని సూ చించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్వరగా కొనుగోళ్లు ప్రారంభం చేయాలి

## బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య



**ప్రజా దీవెన, తుంగతుర్తి :** తుంగతుర్తి మండలంలో ఇటీవల ప్రారంభం చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం తుంగతుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని ఇంకా ప్రారంభం కాని కేంద్రాలు తక్షణమే ప్రారంభం చేయాలని అధికారులను కోరారు. రానున్న రోజుల్లో అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అంచనా ఉన్నది కాబట్టి రైతులు ఇబ్బంది పడకుండా వెంటనే మిల్లులు కేటాయించి గోనె బస్తాలు పంపి త్వరగా లారీలు మిల్లుల వద్ద దిగుమతి అయ్యేవిధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు .తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంటనే రవాణ అయ్యే విధంగా లారీలను పంపాలని అన్నారు. మిల్లుల వద్ద ఎలాంటి తరుగు కోతలు లేకుండా దిగుమతి చేసుకొని మూడురోజుల్లో రైతు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమచేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు మంచినీటి సౌకర్యం టెంట్ సౌకర్యం కల్పించే విధంగా నిర్వాకులకు ఆదేశాలివ్వాలని అన్నారు. రైతు కొనుగోలు కేంద్రాల్లో కానీ మిల్లుల వద్ద కానీ రైతులు దోపిడీకి గురికాకుండా ప్రభుత్వ అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తునికి సాయిలు, గోపగాని రమేష్, గోపగాని వెంకన్న, భాస్కర్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్





**ప్రజా దీవెన, నకిరేకల్:** రోడ్డు ప్రమాదాలు జరగకుండా పెద్ద ఎత్తున ప్రజలలో అవగాహన క ల్పించాల్సిన అవసరం ఉందని రా ష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షే మ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇ న్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు మార్ అన్నారు. ప్రజా పాలన- ప్రగ తి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభు త్వం ఈనెల 13 నుండి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహి స్తున్న విషయం తెలిసిందే. ఇందు లో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేం ద్రంలో జిల్లా పోలీస్,రవాణాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించి న అరైవ్ అలైవ్ అవగాహన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నివారించేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి న అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్ల లో వెళ్లేవారు సీటు బెల్టు ధరించా లని చెప్పారు. వాహనాలపై వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించా లని అన్నారు. పోలీసు అధికారు లు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారు లు, ఇతర రహదారులపై అతివేగం తో వెళ్లే వాహనాలను నియంత్రిం చేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నా రు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టి సారించాలన్నారు. ఈ విషయంపై అందరికీ అవగాహ న కల్పిస్తే రహదారి ప్రమాదాలు త గ్గుతాయన్నారు. నల్లగొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మా ణానికి ప్రతిపాదనలు పంపిస్తే రా ష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ని ధులు మంజూరు చేయి-ంస్తానని, అ లాగే నకిరేకల్ లో స్థలం చూపిస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాని కి నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో హత్యలతో పోలి స్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయే వారి సంఖ్య ఎక్కువగా ఉందని, రో డ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భ ద్రత నియమాలు పాటించాలని కో రారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణా ళి క 99 రోజుల కార్యాచరణ ప్రణాళి కలో భాగంగా ప్రత్యేకించి రహదారి భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమా న్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదని, పోలీసు, ట్రా న్స్పోర్ట్ శాఖల సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్ర మం ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అ వగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరానికి 8 00 మంది హత్యలకు గురై చని పో తుండగా రోడ్డు ప్రమాదాలలో 75 00 మంది చనిపోతున్నారన్నారు. నల్గొండ జిల్లాలో హత్యల కారణం గా 24 మంది చనిపోతే రోడ్ యా క్సిడెంట్లలో 325 మంది చనిపోతు న్నారని, సూర్యాపేట జిల్లాలో హ త్యల కారణంగా 25 మంది, రోడ్డు ప్రమాదాలలో 230 మంది గత సం వత్సరం చనిపోయినట్లు ఆయన గణాంకాలు వివరించా రు. అన్ని శాఖల సమన్వయంతో వీటిని త గ్గించాల్సిన అవసరం ఉందని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని, అధికా రులు అందరూ పాల్గొనాలని పిలు పునిచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి ప రిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లే వారు హెల్మెట్ , ఫోర్ వీలర్ పై వెళ్లే వారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం వెనక కూ ర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. ర హదారులపై చనిపోయిన వారిలో 65 శాతం కాలినడకన వెళ్లేవారు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారే చ ని పోతున్నారని తెలిపారు. వాహ నా లు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉం డాలని , హెల్మెట్ ధరించాలని ఎవ రు వాహనదారునికి చెప్పాల్సిన అ వసరం లేదన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహిం చిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాస నసభ్యులు వేముల వీరేశం మాట్లా డుతూ జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉన్నందున రో డ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళ న ఉ ందని , రోడ్డు ప్రమాదాల నివా రణకు పెద్ద ఎత్తున అవగాహన కా ర్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్, ఆ లైవ్ గొప్ప కార్యక్రమం అ ని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవం తం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమా న్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లా డుతూ ఏప్రిల్ 13 నుండి 18 వర కు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగం గా జిల్లా అంతటా రోడ్డు భద్రత కా ర్యక్రమాలు చేపట్టామని,హెల్మెట్ లే ని వారు తప్పకుండా హెల్మెట్ కొ నుక్కుని ధరించి వాహనాలు నడ పాలని, జిల్లాలో రోడ్ సేఫ్టీ సమా వేశాలను క్రమం తప్పకుండా నిర్వ హిస్తున్నామని, జిల్లాలో రోడ్డు ప్ర మాదాలు తగ్గించడానికి కృషి చేస్తా మని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మా ట్లాడుతూ నల్గొండ జిల్లాలో జాతీ య రహదారి నిడివి ఎక్కువగా ఉందని, గత సంవత్సరంతో పోలి స్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాం గం, పోలీసులు తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2024 సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 390 మంది చని పోతే, గత సంవత్సరం 347 మంది చనిపోయారని తెలిపారు. రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గు త్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యు లు మందుల సామేలు , తదితరు లు మాట్లాడారు.మిర్యాలగూడ శా సనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థా నిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలె క్టర్ వై. అశోక్ రెడ్డి, డిఐజి చౌహన్, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ రజిత, స్థానిక ప్ర జాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ నకరికల్ శాసనస భ్యులు వేముల వీరేశం 2000 మందికి హెల్మెట్లను ఇవ్వాలని నిర్ణయించగా ఇన్చార్జి మంత్రి, డి జిపి ల చేతుల మీదుగా వాటిని అందజేశారు. కార్యక్రమానికి హా జరైన వారందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. నకిరేకల్ ని యోజకవర్గ పరిధిలోని సుమారు 40 మంది గ్రామ సర్పంచ్లు తమ గ్రామ పరిధిలో హెల్మెట్ లే కుండా వాహనాలు నడపమని తీ ర్మాని స్తూ తీసుకున్న నిర్ణయాలను రాత పూర్వకంగా మంత్రికి అందజేశారు. అరేయ్ అలైయు కార్యక్రమంలో భాగంగా సమావేశ ప్రాంగణంలో కంటి చికిత్స శిబిరాన్ని అరైవ్ అలై వుపై ఏర్పాటుచేసిన గ్రంథాల యా న్ని మంత్రి సందర్శించారు.









# కేంద్రంచర్యలతో దక్షిణాదికి తీరని నష్టం

## మాజీ ఎంపీ హనుమంతరావు ఆందోళన

**ప్రజా దీవెన, నల్లగొండ:** డిలిమిటే షన్ దక్షిణ భారతానికి భారీ నష్టం చేస్తుందని మాజీ రాజ్యస భ స భ్యుడు వి.హనుమంతరావు (వి హెచ్) ఘాటుగా హెచ్చరించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవా రం ఆయన జిల్లా కాంగ్రెస్ అధ్య క్షు డు పున్నా కైలాష్ నేతతో కలిసి ఏ ర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఘాటువ్యాఖ్యలు చేశారు. జనాభా ఆధారంగా మాత్రమే డీలి మిటేషన్ చేయడం వల్ల దక్షిణానికి సీట్లు తగ్గే ప్రమాదముందని విహెచ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలతో చర్చించకుండా తనదైన శైలిలో డిలిమిటేషన్ చేపడు తోందని విమర్శించారు. ఉత్తర భారత రాష్ట్రాల్లో పార్లమెం ట్ సీట్లు పెరుగుతాయని,దక్షిణ రా ష్ట్రాల ప్రభావం తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలా జరిగితే భవిష్యత్‌లో అధికారంలోకి రావడం కొన్ని పార్టీలకు సులభ మవుతుందని ఆయన ఆరోపించారు. జనగణనలో బాగంగా కులగణన తప్పనిసరిగా ఉండాలని విహెచ్ డిమాండ్ చేశారు. జనాభా ఆధారంగా హక్కులు ఉండాలని, బడ్జెట్ లో సరైన వాటా దక్కాల్సిందేనని, రాజకీయ ప్రతి నిధిత్వం పెంపు జరగాల్సిదేనని ఇ వన్నీ సాధ్యమవుతాయని ఆయ న వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ లకు ప్రత్యేక కోట ఉండాలని డి మాండ్. అదేవిధంగా దేశంలో 60 శాతం పైగా ఉన్న బీసీల కోసం ప్ర త్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చే యాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీప్రభుత్వంపై విమర్శ లు గుప్పించారు. దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిం చారు.కానీ భారత్ ఎప్ప టి కీ సెక్యులర్ దేశమేనని స్పష్టం చేశా రు. ఏప్రిల్ 16న ఢిల్లీలో కాశీగ్రెస్ ఆ ధ్వర్యంలో భారీ ధర్నా తలపె ట్టిన ట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, అనగారిన వర్గాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. బల హీన వర్గాలకు అన్యాయం జరిగి తే సహించమని విహెచ్ తీవ్రంగా హెచ్చరించారు. గుడిపాటి లక్ష్మీనరసయ్య, ముంతాజ్ అలీ, అన్నెబో యిన సుధాకర్, నో ముల జనార్ధన్, రవీందర్ రెడ్డి, ధనుంజయ, సైదులు, మేకల సాగర్ రెడ్డి, జిల్లా వెంకటేశం, జస్వంత్, చిలుక రాజు సతీష్, జేరిపోతుల ర మేష్ గౌడ్ వెంకట నరసయ్య, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.






Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA

# రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే అవగాహన కార్యక్రమం

**తల్లిదండ్రులు మేల్కొలపండి.**
**ప్రయాణ సమయంలో రోడ్డు నియమాలు పాటించండి.**
**మీ పిల్లలకు ఆదర్శంగా ఉండండి.**
**పిల్లలు వాహనాలు నడపవద్దు.**
**రహదారి నియమాలు పాటించేలా తల్లిదండ్రులకు లేఖలు రాయాలని విద్యార్థులను కోరిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం 3వ రోజున సూర్యాపేట పట్టణ సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట టౌన్ లో గల సిటీ టాలెంట్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ గార్లు హాజరయ్యారు. కార్యక్రమం ఏర్పాటు గురించి, రహదారి వినియోగంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిమాలగురించి పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు తెలిపే కరపత్రాలు పోస్టర్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి, రోడ్లపై ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలి, రోడ్లపై నిర్లక్ష్యం జీవితాన్ని నాశనం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి, ఎవరైనా తప్పుడు మార్గాలు సూచించిన తప్పుడు పనులకు ప్రోత్సహించిన వాటిని ఉపాధ్యాయుల దృష్టికి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. నిర్లక్ష్యం వల్ల సంభవించిన రోడ్డు ప్రమాదాలను గురించి వివరించారు. తల్లిదండ్రులతో పాటు వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై తల్లిదండ్రులు ఆజాగ్రత్త ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు నియమాల గురించి రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని హెల్మెట్ వాడడం సిద్ధి బెల్ట్ ధరించడం గురించి వివరించాలని అన్నారు. హెల్మెట్ వినియోగించడం గురించి, సీట్ బెల్ట్ ధరించడం గురించి, మద్యం మత్తులో వాహనాలు నడపకూడదు అనే విషయం గురించి తల్లిదండ్రులకు లేఖల ద్వారా తెలియజేయాలని అన్నారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరిస్తామని సీట్ బెల్ట్ పెట్టుకుంటామని మద్యం తాగి వాహనాలు నడపమని తల్లిదండ్రుల నుండి పిల్లలు ప్రామిస్ తీసుకోవాలని అన్నారు. మీపై తల్లిదండ్రులు ఎన్నో కలలు ఆశలు పెట్టుకుంటారని వీటిని నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నదని అన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే రహదారులపై ప్రమాదాల సంభవించి మృత్యువాత పడతారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు అందించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, కార్యక్రమానికి హాజరైన మీడియా ప్రతినిధులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎమ్మార్వో కృష్ణయ్య, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, విద్యా సంస్థల యాజమాన్యం, పోలీస్, ఆర్టీవో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## శాలిగౌరారం గ్రామపంచాయతీ కార్యదర్శిని సస్పెన్షన్ ఫిర్యాదుపై విచారణ



**శాలిగౌరారం, ఏప్రిల్ 16:** శాలిగౌరారం గ్రామపంచాయతీ కార్యదర్శి మహేశ్వరం విజయ్ కుమార్ ను సస్పెండ్ చేయాలంటూ జిల్లా కలెక్టర్‌కు ఎంపీడీఓ చేసిన ఫిర్యాదుపై నల్లగొండ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఆర్డీవో యారాల అశోక్ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి శంకర్ నాయక్ విచారణ చేపట్టారు.బుధవారం వారు శాలిగౌరారం ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకొని విచారణ నిర్వహించారు. కార్యదర్శులు ఎంపీడీఓపై చేసిన ఫిర్యాదుపైనా సమగ్రంగా నివేదిక సేకరించామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి విలేకరులకు తెలిపారు. సేకరించిన నివేదికను తదుపరి చర్యల నిమిత్తం కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఎంపిడిఓ అవినీతి అక్రమాలు చేస్తూ తమను వేదిస్తుందని పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదును తమ విచారణ చేపట్టలేదని, ఎంపీడీఓ పై దళిత సంఘాలు, అఖిలపక్ష నాయకులు కూడా పిర్యాదు పై కూడా విచారణ చేస్తామన్నారు. కార్యాలయం బయట దళిత, అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ ఎంపీడీఓ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షం లో ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు.

## ఆకారం గ్రామంలో బడి బాట'



శాలిగౌరారం, ఏప్రిల్ 15 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు శాలిగౌరారం మండలం ఆకారం మండల ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో 'ప్రొ. జయశంకర్ బడిబాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, ప్రయోజనాలను వివరించారు. శాలిగౌరారం మండలంలోనే అక్షర గురుకుల సీట్లు పొందిన ఆకారం పాఠశాల విద్యార్థుల వివరాలతో కూడిన బ్యానర్‌ను ప్రదర్శించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాం అందుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్, ఉపాధ్యాయులు జి. ప్రభాకర్ రెడ్డి, లక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, వరావతి విద్యార్థులు పాల్గొన్నారు.

## నోటీసు ఇవ్వకుండానే స్థల అక్రమణ



**ప్రజాదీవేన, కోదాడ:** పట్టణానికి చెందిన వేముల శ్రీనివాస్ కోదాడ–మేళ్లచెరువు రోడ్లో చాలా కాలం నుండి తాను 2008 లో గఫూర్ దగ్గర 152 గజాల ఈ స్థలమును కొనుగోలు చేశారు .ఈ స్థలంలో చాలా కాలం నుండి మెకానిక్ షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నాడు. కొంతమంది ఒత్తిళ్ళ మేరకు మున్సిపల్ ఆఫీస్ వాళ్లు గతంలో ఈ స్థలాన్ని ఆక్రమించాలని ప్రయత్నం చేయడంతో బాధితుడు తన సొంత భూమి కావడంతో వేముల శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించాడు. కోర్టుకు మున్సిపల్ కమిషనర్ హాజరై లీగల్ గా అన్ని శ్రీనివాస్ కే ఉన్నవీ మాకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారని . మరలా ఇప్పుడు, రోడ్డు విస్తరణ కొరకు 24 ఫీట్ల రోడ్ తీయాలని ఆలోచన, కమిషనర్ కు కలిగింది చాలా మంచి ఆలోచన,కానీ అది తాను కొనుగోలు చేసిన సొంత భూమి కాబట్టి, తనతో సంప్రదింపులు జరపాలిని భాదితుడు వేముల శ్రీనివాస్ తెలిపారు ఇ సంర్భంగా భాదితుడు విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది రాజకీయం అడ్డుపెట్టుకొని నా స్థలం వెనకాలో ప్లాటు ఉండటంతో ఆ ప్లాట్ కు భూమి రేటు కోట్లకు పెరగాలని కమిషనర్ ను ఒత్తిడి చేయించి ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే తన స్థలాన్ని జెసిబి తో కూలగొటి ఆక్రమించాలని చూస్తున్నారని. తనకు న్యాయం చేయాలని లేని పక్షంలో తాను ఆత్మహత్య శరణ్యమని బాధితుడు వాపోతున్నాడు.

## ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి





**ప్రజా దీవెన, దేవరకద్ర:** సమాజం లో ప్రతి ఒక్కరూ రహదారి నియ మాలు పాటించాలని దేవరకద్ర ఎస్ ఐ బి. నాగన్న పిలుపు నిచ్చా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణలో బుధవారం పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ బి.నాగన్న ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన చౌరస్తాలో పెద్ద ఎత్తున మానవహారం ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనం పై ప్రయానించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తామని, రోడ్ల పై అధిక వేగం తో, మద్యం సేవించి వాహనం నడపమని అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నాగన్న మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం, బైక్ స్టంట్లు చేయడం, మద్యం సేవించడం, మాదక ద్రవ్యాలకు బానిసకావొద్దన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనై తమ బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దన్నారు. క్రమశిక్షణ తో చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఉపాధ్యాయు లు,యువకులు, ఎస్ ఐ నాగన్న ను పెద్ద ఎత్తున సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ద మోని లక్ష్మీ ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆత్మకూరి కవిత నాగేశ్వర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం శ్రీనివాస్ రావు, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, పెద్ద మోని ఆంజనేయులు, బోయ రాములు, నాగరాజు, మన్యం, బాలయ్య, రాజు గౌడ్, మన్యం కొండ, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. రాజశేఖర్, పోలీస్ కానిస్టేబుళ్ళు పి. శ్రీనివాసులు, యం. నాను నాయక్, వి. లక్ష్మణ్, ఉపాధ్యాయులు దోమ శంకర్, చంద్ర శేఖర్, మదన్, విజయ లక్ష్మీ, సుజాత, వెంకట్రాములు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు, మహిళా గ్రూప్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూరు మల్లారం పాఠశాలలో స్నాతకోత్సవం

**పాల్గొన్న పిఆర్టియు రాష్ట్ర ప్రధా న కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్**





**ప్రజా దీవెన, కట్టంగూర్ :** సౌకర్యాలు మీ వంతుగా సమకూర్చితే విద్య లో నాణ్యత మా వంతుగా విద్యా ర్థులకు అందిస్తామని పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ అన్నారు. బుధ వారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం మల్లారం గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమి క పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు సమ్మెటి తిరుమలేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన స్నాత కోత్సవం మరియు వార్షికోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవ పత్రాల ను గ్రామస్తులతో పాటు, మండల విద్యాధికారులతో కలిసి ఆయన విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుంకరి బి క్షం గౌడ్ మాట్లాడుతూ కేవలం 6 00 మంది జనాభా ఉన్న ఇంత చి న్న గ్రామంలో ఇంత పెద్ద స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం పాఠశాలతో ఈ గ్రామ ప్ర జలు మమేకం కావడం వల్లే సాధ్యమయ్యిందని తెలిపారు. మల్లారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఇద్దరు మాత్రమే ఉండేవా రని, నేడు పాఠశాల లో విద్యార్థుల సంఖ్య 42 కు చేరిందంటే అది కేవలం ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యులు సమ్మెటి తిరుమలేష్ గౌడ్, మరో ఉపాధ్యాయుడు షరీఫుద్దీన్ ల కృషి అమోఘమైనదని సుంకరి బిక్షం గౌడ్ కొనియడారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పని చే సే ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు ఇటువంటి పాఠశాల ను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉన్నతస్థాయికి

తీసుకెళ్లాలని కోరారు. ప్రతి తరగ తికి ఒక గది, ప్రతి తరగతికి ఒక టీచర్, ప్రతి పాఠశాల కు ఒక వ్యా యామ ఉపాధ్యాయుడిని, పాఠశాలకు ఒక ప్రధానోపా ధ్యా యుడిని ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సుంకరి బిక్షం గౌడ్ కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ పెద్ది నాగ మణి మల్లేష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ అబ్బగోని శైలజ, కట్టంగూర్, నకిరేకల్ మం డలాల ఎంఈఓలు అంబటి అం జయ్య, మేక నాగయ్య, బిసిటి యు జిల్లా అధ్యక్షులు పాపని వెంక టరమణ, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సమ్మెటి తిరుమలేష్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయుడు షరీఫుద్దీన్, పాఠశాల అభివృద్ధి దాత పెద్ది బాలనర్సింహ్మా గౌడ్, మాజీ సర్పంచ్ దాసరి సంజయ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రు లు, వార్డు సభ్యులు, వివిధ ఉపా ధ్యాయ సంఘాల నాయకులు నిమ్మనగోటి వెంకటరమణ, చింత కాయల పుల్లయ్య, పున్న శ్రీని వా స్, పుట్ట రాములు, సముద్రాల నారాయణ, డి.వి.ఎస్ ఫణి కు మార్, వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, చిం తల విజయ్ కుమార్ రెడ్డి, అద్దంకి సునిల్, గుండగోని రవి శంకర్ గౌ డ్, పి. శ్రీనివాస్, బత్తుల భాస్కర్, బొడ్డు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లల అభ్యున్నతికి సరైన పోషకాహారం అవసరం





**నల్లగొండ జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి**

ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: చిన్నపిల్లల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకమని జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి తెలిపారు. '8వ పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని చర్లపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే ఈ కార్యక్రమంలో తల్లి–శిశు పోషణ, ఆరోగ్య అవగాహనపై కార్యక్రమా లు నిర్వహిస్తున్నామ న్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు తెలిపారూ.మాట, కదలికలు, స్పందన ప్రతి పిల్లలో వయస్సు ప్రకారం గమనిస్తూ వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ఆరు నెలలలో చిన్నారులు చిరునవ్వు, తిరగడం, సంవత్సరంలోపు పిల్లలు నడవడానికి ప్రయత్నం చేయడం, రెండు సంవత్సరాలలో వాళ్ళు చిన్న చిన్న మాటలు మాట్లాడటం ఎప్పటికప్పుడు వెంటనే గుర్తించాలన్నారు. ఈ లక్షణాలు లేకపోతే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. తల్లిదండ్రులకు పిల్లలతో ఎక్కువగా మాట్లాడడం,ఆటలు ఆడించడాం, ప్రేమగా చూసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టీవీ / మొబైల్ ఎక్కువగా చూపించకుండా ఆటలు వాడేలా అక్షరాలు గుర్తుపట్టేలా వారికి నేర్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సిడిపిఓ తూముల నిర్మల సూపర్వైజర్ పార్వతి అంగన్వాడీ టీచర్లు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ :** రోడ్డు భద్రత అందరి బాధ్యత అని రోడ్డు నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చుని జిల్లా ఎస్పి శరత్ చం ద్ర పవార్ సూచించారు.ప్రజా పాల న, ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సం దర్భంగా పోలీస్ ఆధ్వర్యంలో చేప ట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కా ర్యక్రమం బుధవారం మూడో రోజు పట్టణంలోని డివికె రోడ్ట్ లో గల మౌంట్ ఫోర్ట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉంటే ప్రమాదాలు తగ్గుతాయని తల్లిదండ్రులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా విద్యార్థులు ప్రేరేపిం చాలని సూచించారు. హెల్మెట్ లే ని ప్రమాదాల్లో జిల్లాలో ప్రతి సంవత్సరం ప్రాణ నష్టం ఎక్కు వగా జ రుగుతుందని జీబ్రా క్రాసింగ్ విని యోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిం చ డం, సీట్ బెల్ట్ వినియోగంపై స్ప ష్ట మైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్టైన్ సీఐ రాజశే ఖ ర్ రెడ్డి,ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, ఎస్ఐలు గోపాల్ రావు, సతీ ష్ తదితరులు పాల్గొన్నారు.





# కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేయండి

## ఆలయ డిప్యూటీ ఈవో నవీన్‌కు వినతిపత్రమిచ్చిన బీజేపీ నాయకులు



యాదగిరిగుట్ట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వర్తక సంఘం పేరుతో భక్తులను దోచుకు తింటున్న వర్తక సంఘాన్ని వెంటనే రద్దుచేసి దుకాణాలను బహిరంగ వేలం వేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మే-రకు బుధవారం కొండపైన ఆలయ ఈవో భవాని శంకర్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో.. ఆలయ డిప్యూటీ ఈవో నవీన్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, యాదగిరిగుట్ట బీజేపీ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ.. గత 40 ఏళ్ల నుంచి వర్తక సంఘం పేరుతో దుకాణాలను నడుపుకుంటూ వర్తక సంఘం వ్యాపారులు భక్తులను జలగల్లా దోచుకుతింటున్నారని ఆరోపించారు. ఒక్క కొబ్బరికాయ రూ.100, వాటర్ బాటిల్ కు రూ.40 వసూలు చేస్తూ భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వర్తక సంఘం పేరుతో తాతల నుండి తండ్రులు.. తండ్రుల నుండి పిల్లలు దుకాణాలు నడుపుకుంటూ ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి ఏడాదికి ఒకసారి షాపులను టెండర్ల వేసి బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా.. గత 40 ఏండ్ల నుండి పలు దుకాణదారులు వర్తక సంఘం ఏర్పాటు చేసుకుని.. అధికారులతో కుమ్మక్కై రెన్యూవల్ చేసుకుంటూ ఆలయ ఖజానాకు గండి కుడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం బహిరంగ వేలం ద్వారా ఒక్కో షాపు ఏడాదికి రూ.కోట్ల ధర పలుకుతుండగా.. 110 షాపులతో వర్తక సంఘంగా ఏర్పడి.. 110 షాపులకు గానూ ఏడాదికి కేవలం రూ.1.50 కోట్లు మాత్రమే చెల్లిస్తూ ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఇతర దుకాణాలకు ఆలయ అధికారులు టెండర్లు నిర్వహిస్తే బినామీల పేరుతో బెదిరించి ఆ దుకాణాలను కూడా వర్తక సంఘం వ్యాపారులే దక్కించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ ఆదాయాన్ని భారీగా గండి కొడుతున్న వర్తక సంఘాన్ని వెంటనే రద్దు చేసి షాపులకు టెండర్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ వర్తక సంఘాన్ని రద్దు చేయకుంటే బీజేపీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. వర్తక సంఘం వ్యాపారుల ఆగడాలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి రాష్ట్రస్థాయి పోరాటానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మండల మాజీ అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, టౌన్ సెక్రటరీలు ప్రభాకర్, సత్యం, కర్ణ, సురేష్, సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, కృష్ణ, బుచ్చిబాబు, బండకింది సాయి గౌడ్, ప్రశాంత్, విజయ్, శ్రీనాథ్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

# నిబంధనల ప్రకారం డిగ్రీ అడ్మిషన్లు, కోర్సుల నిర్వహణ జరగాలి

## ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపా ల్ తో ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో డి గ్రీ అడ్మిషన్లు మరియు కోర్సుల ని ర్వహణ వీధి విధానాలపై సమావే శం నిర్వహించారు. ఈ సందర్భం గా ఉపకులపతి మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో నిబంధనల ప్రకారం నిర్వహించాలని, దోస్త్ నియమా ప్రకారం 25% కన్నా కోర్సుల్లో విద్యార్థులు తక్కువ ఉంటే కోర్సు రద్దు పరచి వారిని వేరే గ్రూప్లో కానీ వేరే కళాశాలకు కానీ పంపివేయా లని సూచించారు. ఈ సందర్భంగా కళాశాలలోని అడ్మిషన్ ప్రక్రియ విద్యార్థుల సంఖ్యను ఒక్కొక్కటిగా చర్చించి తగు సూచనలు చేశారు. కోర్సుల నిర్వహణకు నాణ్యమైన విద్యను అందించి మెరుగైన మాన వ వనరులను అందించాల్సిన బా ధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డై రె క్టర్ వై ప్రశాంతి, డా జయంతి, సమ రీన్ కాజ్మీ, మరియు వివిధ కళాశా లల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## ఎంజియు చరిత్ర విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన



మహాత్మా గాంధీ విశ్వవిద్యాల యం చరిత్ర మరియు టూరిజం విభాగం విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన లో భాగంగా పానగల్ లోని ఛాయా సోమేశ్వర ఆలయం పచ్చల సోమేశ్వర ఆలయం మరియు మ్యూజి యంతో పాటు పానగల్ ఉదయ స ముద్రం తటకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆచార్య విజయ బాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయి ప ర్యటనతో విద్యార్థులకు పురావ స్తు జ్ఞానం,శిల్ప కళా వైభవం తా లూకు చారిత్రక ఆధారాలను ప్ర త్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రశస్తమైన ఛా యా సోమేశ్వర ఆలయం నాటి సాంకేతికత విద్యార్థులకు అర్థం చేసుకోవడంతోపాటు నాటి సం స్కృతి సాంప్రదాయాలపై అవగా హన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆచా ర్య విజయబాబు, డా పనస రామ కృష్ణ, డా షరీఫ్, వివేక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ రాష్ట్రస్థాయి కబడ్డీకి వల్లాల మోడల్ స్కూల్ బాలికల జట్టు ఎంపిక



**శాలిగౌరారం ఏప్రిల్ 15 :** ఇటీవల నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన పీఎం శ్రీ జిల్లాస్థాయి బాలికల కబడ్డీ క్రీడోత్సవాల్లో శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్ బాలికల జట్టు ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ కలెక్టరేట్ భవనంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆర్డీఓ యారాల అశోక్ రెడ్డి, డీఎస్ఓ అక్బర్ అలీ, స్కూల్ గేమ్స్ సెక్రటరీ విమల ఎంపికైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన జట్టును రాష్ట్రస్థాయి పీఎం శ్రీ క్రీడోత్సవాలకు ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ సెక్రటరీ విమల తెలిపారు. పీఎం శ్రీ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల పీడీ బొడ్డు మల్లేష్‌ను ప్రిన్సిపల్ కృష్ణమోహన్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# నిజామాబాద్ మార్కెట్లో పసుపు రైతుల దాడి

## ధరలు తగ్గించి కొనడంపై ఆందోళన

**నిజామాబాద్,ఏప్రిల్15 :** నిజామాబాద్ మార్కెట్ యార్డుపై పసుపు రైతులు దాడికి దిగారు. బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేస్తూ పసుపు ధర తగ్గిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో ఒక ధర ఉంటే.. ఆఫ్ లైన్ ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ అధికారుల తీరుపై మండిపడ్డ రైతులు.. ఆఫీస్ పై దాడి చేశారు. మార్కెట్ అధికారులను ఘెరావ్ చేశారు. కుర్చీలు, అద్దాలు ధ్వంసం చేశారు. మార్కెట్ లో బహిరంగవేలం ద్వారా జరుగుతున్న కొనుగోళ్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ మార్కెట్ యార్డుకు భారీగా పసుపు అమ్మకానికి వచ్చింది. దాదాపు 50 వేల బస్తాల పసుపును రైతులు మార్కెట్ కు తీసుకొచ్చారు. ఆన్ లైన్ లో క్వింటాల్ పసుపు ధర రూ 16వేలు ఉండగా.. బహిరంగ వేలం ద్వారా క్వింటాల్ పసుపును మూడు వేలు తగ్గించి రూ. 13వేలకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆఫ్ లైన్ కొనుగోళ్లు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త కోణం

## కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు ఆర్థిక బంధం

**హైదరాబాద్,ఏప్రిల్15 :** మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఏడాది దుబాయ్‌లో డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా మరణించిన కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉ న్నట్లు పోలీసులు గుర్తించారు. రరోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, కేదార్‌కు మధ్య భారీ ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఖ్యంగా రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతా నుంచి కేదార్‌కు రూ.25 లక్షలు బదిలీ అయినట్లు పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ఈ ఆర్థిక లావాదేవీల గురించి రోహిత్ రెడ్డి, రితేష్‌ని ప్రశ్నించగా ఇద్దరూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వారు విచారణకు సహకరించడం లేదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. మరిన్ని విషయాలు రాబట్టడానికి కస్టడీని పొడిగించాల్సిన అవసరం ఉందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు.

# హనుమాన్ మాల ధరించిన విద్యార్థికి అవమానం

## హెడ్మాస్టర్ తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం

**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్15 :** హనుమాన్ మాలలో వచ్చిన విద్యార్థిని పాఠశాలలోకి అనుమతించకపోవడంపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. 7వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి హనుమాన్ దీక్ష తీసుకున్నాడు. దీంతో హనుమాన్ మాల ధరించి పాఠశాలకు వెళ్లాడు. అయితే పాఠశాల హెడ్ మాస్టర్ ఆ విద్యార్థిని గేటు వద్దే అడ్డుకున్నారు. మాల ధరించి తరగతి గదిలోకి రాకూడదని చెప్పారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్నారు. హెడ్ మాస్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులు, బజరంగదళ్ కార్యకర్తలు.. పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. పాఠశాల ప్రాంగణంలో నినాదాలు చేస్తూ బైఠాయించారు.

# కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే ప్రభుత్వ మద్దతు ధర



శాలిగౌరారం, ఏప్రిల్ 16 : ధాన్యం కొనుగోలు కేంద్రం లోనే ధాన్యం ను విక్రయించిన రైతులకు మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామ సర్పంచ్ కట్టా లక్ష్మి- వెంకటరెడ్డి అన్నారు.గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కట్టా లక్ష్మి - వెంకటరెడ్డి సింగిల్ విండో సీ ఈ ఓ నిమ్మల ఆంజనేయులు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎండిన ధాన్యం ను మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ అంజయ్య, నాయకులు భూపతి అంజయ్య, వార్డు సభ్యులు దొనకొండ వెంకన్న, మచ్చగిరి, కడారి జానమ్మతో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లఖ్‌నవూపై బెంగళూరు గెలుపు



## అదరగొట్టిన కోహ్లీ.. రసిక్‌కు 4 వికెట్లు

బెంగళూరు: విరాట్ కోహ్లీ (34 బంతుల్లో 6 ఫోర్లు, ఓ సిక్స్‌తో 49)తోపాటు బౌలర్లు చెలరేగంతో.. ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) టాప్ లేపింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 5 వికెట్లతో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ)ను చిత్తు చేసింది. తొలుత లఖ్‌నవూ 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. మిచెల్ మార్ష్ (40), ముకుల్ చౌధరి (39), ఆయుష్ బదోని (38) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. రసిక్ సలామ్ 4, భువనేశ్వర్ 3 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో బెంగళూరు 15.1 ఓవర్లలో 149/5 స్కోరు చేసి గెలిచింది. కెప్టెన్ రజత్ పటీదార్ (27), జితేష్ శర్మ (23) రాణించారు. ప్రిన్స్ 3, అవేశ్ 2 వికెట్లు తీశారు. హాజెల్‌వుడ్ (4-0-20-1) 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

### బాదుడే బాదుడు:

ఛేదనలో ఇంపాక్ట్ ప్లేయర్ కోహ్లీ విజృంభించడంతో.. బెంగళూరు సులువుగా నెగ్గింది. మరో ఓపెనర్ సాల్ట్ (7) విఫలమైనా.. కోహ్లీ క్లాస్ ఆటతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మరో ఎండ్‌లో దేవ్‌దత్ పడిక్కల్ (10) స్ట్రయిక్ రొటేట్ చేస్తూ సహకారం అందించాడు. మూడో ఓవర్‌లో షమి బౌలింగ్‌లో హ్యాట్రిక్ బౌండ్రీలు బాదిన విరాట్.. ఆ తర్వాతి ఓవర్‌లో ప్రిన్స్ బౌలింగ్‌లో మరో 4 ఫోర్లు కొట్టాడు. అనంతరం దిగ్వేష్ బౌలింగ్‌లో విరాట్ సిక్స్ బాదడంతో.. పవర్‌ప్లేను బెంగళూరు 60/1తో ముగించింది. అయితే, 8వ ఓవర్‌లో పడిక్కల్‌ను అవేశ్ క్యాచవుట్ చేయడంతో.. రెండో వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఫిఫ్టీకి పరుగు దూరంలో ఉన్న కోహ్లీని కూడా అవేశ్ వెనక్కిపంపాడు. ఈ దశలో పటీదార్, జితేష్ మూడో వికెట్‌కు 13 బంతుల్లో 35 రన్స్ జోడించడంతో.. బెంగళూరు లక్ష్యం దిశగా సాగింది. అయితే, 13వ ఓవర్‌లో పటీదార్, జితేష్‌లను ప్రిన్స్ అవుట్ చేసి షాకిచ్చాడు. కానీ, డేవిడ్ (14 నాటౌట్), షెపర్డ్ (14 నాటౌట్) 29 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించారు.



### చెలరేగిన బౌలర్లు:

మందకొడి పిచ్‌పై బెంగళూరు బౌలర్లు సమష్టిగా చెలరేగడంతో.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. పవర్‌ప్లేలో హాజెల్‌వుడ్ కట్టుదిట్టంగా బంతులేయడంతో.. ఓపెనర్లు మార్ష్, మార్‌క్రమ్ (12) కష్టంగా తొలి వికెట్‌కు 32 పరుగులు జోడించారు. సిక్స్‌తో దూకుడుగా ఆడే ప్రయత్నం చేసిన మార్‌క్రమ్‌ను రసిక్ అవుట్ చేశాడు. కెప్టెన్ పంత్ (1) రిటైర్డ్ హర్ట్ కాగా, పూరన్ (1)ను హాజెల్‌వుడ్ బౌల్డ్ చేశాడు. ఆ దశలో మార్ష్, బదోని నాలుగో వికెట్‌కు 38 రన్స్ జతచేశారు. కానీ, మార్ష్, సమద్ (0)ను క్రునాల్ అవుట్ చేసి దెబ్బకొట్టాడు. 83/4తో ఇబ్బందుల్లో పడిన తరుణంలో బదోనితో కలసి ముకుల్ ఐదో వికెట్‌కు 38 రన్స్ జోడించాడు. కానీ, బదోనీని రసిక్ వెనక్కి పంపడంతో లఖ్‌నవూ బ్యాటింగ్ పేకమేడలా కూలింది. మళ్లీ క్రీజులోకి వచ్చిన పంత్‌తోపాటు లిండే (7), షమి (0)ను భువీ పెవిలియన్ చేర్చగా..ఆఖరి ఓవర్‌లో ముకుల్, అవేశ్ ఖాన్ (1) వికెట్లను రసిక్ తీశాడు.

# కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు

## గ్రీన్‌ను కొనుగోలు చేసి కేకేఆర్ తప్పు చేసింది

### భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్



2026 ఐపీఎల్‌లో భారీ అంచనాలతో అడుగు పెట్టిన కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ వరుసగా విఫలమవుతున్నాడు. ఇప్పటిదాకా అతడి నుంచి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ రాలేదు. అటు బ్యాటుతోపాటు బంతితోనూ ఫెయిల్ అవుతున్నాడు. దీనిపై భారత? మాజీ ఓపెనర్? వీరేంద్ర సెహ్వాగ్ స్పందించాడు. గ్రీన్‌ను కొనుగోలు చేసే విషయంలో కేకేఆర్ ఫ్రాంచైజీ తప్పు చేసిందని అభిప్రాయపడ్డాడు. చేసిన? తప్పును ఒప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదని కేకేఆర్?ను ఉద్దేశిస్తూ అన్నాడు. తాజాగా చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో కేకేఆర్? ఓడిపోయిన అనంతరం క్రిక్?బజ్?తో మాట్లాడుతూ సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్?లో సీఎస్కే నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్? 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమై 32 రన్స్? తేడాతో ఓడింది. ఈ మ్యాచ్?లో గ్రీన్? డకౌట్? అయ్యాడు. ఇప్పటిదాకా ఈ సీజన్?లో ఐదు మ్యాచ్?లు ఆడిన గ్రీన్ చేసింది కేవలం 56 పరుగులే కావడం గమనార్హం. బౌలింగ్?లోనూ ప్రభావం చూపించలేదు. ఒకే వికెట్? తీశాడు. దీంతో కామెరూన్? గ్రీన్?ని అంత డబ్బు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని సెహ్వాగ్? అభిప్రాయపడ్డాడు. కాగా, గతేడాది జరిగిన మినీవేలంలో గ్రీన్?ను కేకేఆర్ రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసింది."కేకేఆర్ వద్ద చాలా డబ్బు ఉండడంతో కామెరూన్ గ్రీన్?లాంటి ఆటగాడిపై రూ. 25-27 కోట్లు వెచ్చించింది. కానీ అతడు జట్టుకు భారంగా మారాడు. అతడి మ్యాచ్?లో ఆడిస్తే, పరుగులు చేయడం లేదు. ఒకవేళ అతన్ని జట్టులోకి తీసుకోకపోతే, అంత డబ్బు ఖర్చుపెట్టి బెంచ్‌కే ఎందుకు పరిమితం చేశారని ఫ్యాన్స్? ప్రశ్నిస్తారు. అందుకే గ్రీన్ విషయంలో కేకేఆర్ తప్పు చేసింది. గ్రీన్?ను ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి కోనుగోలు చేశామని ఒప్పుకోవాలి. అందుకు సిగ్గుపడాల్సిన పనిలేదు. ఇప్పటికైనా అతన్ని జట్టు నుంచి తొలగించి, వేరొకరికి అవకాశం కల్పించండి. అతని బ్యాటింగ్, బౌలింగ్ రెండింటి వల్ల టీమ్?కు ఎలాంటి ఉపయోగం లేదు" అని సెహ్వాగ్? అన్నాడు.గ్రీన్? స్థానంలో టిమ్ సీఫెర్ట్?ను ఎంపిక చేయాలని సెహ్వాగ్? అన్నాడు. "గ్రీన్?ను బెంచ్?పై కూర్చోబెట్టి, అతని స్థానంలో టిమ్ సీఫెర్ట్‌ను ఆడించాలని నేను కోరుతున్నా. ఇటీవల, అతను న్యూజిలాండ్ తరఫున ఎలా ఆడాడో అందరం చూశాం. ఆ జట్టు ఓపెనర్లు (ఫిన్ అలెన్, సీఫెర్ట్) దూకుడుగా ఆడారు. అందుకే వారిద్దరితోనే (అలెన్, సీఫెర్ట్) ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేయించండి. ఆ తర్వాత అజింక్య రహానెను మూడో స్థానంలో, పావెల్‌ను నాలుగో ప్లేస్?లో ఆడించండి. రాఘువంశీని మ్యాచ్?లో చివరి స్థానంలో పంపించండి. ఒకవేళ రహానె ఔటైతే, రాఘువంశీని క్రీజులోకి దింపండి. ఇంకెవరైనా ఔటయితే, అప్పుడు పావెల్ లేదా రింకు ఆడించండి" అంటూ కేకేఆర్?కు సెహ్వాగ్? సూచనలు చేశారు. అయితే ఈ సీజన్?లో కేకేఆర్ ఓటమి అంచుల్లో ఉండగా రన్?రేట్ కోసం నెమ్మదిగా ఆడుతోంది. ఈ స్ట్రాటజీపైనా సెహ్వాగ్ మాట్లాడాడు. మ్యాచ్?లో ఓడిపోయినా ఫర్వాలేదని కానీ స్వేచ్ఛగా ఆడండి అంటూ కేకేఆర్? ఆటగాళ్లను ఉద్దేశించి అన్నాడు. "మీరు నిజంగా పాయింట్లు సంపాదిస్తున్నప్పుడు మాత్రమే నెట్? రన్?రేట్ పరిగణనలోకి వస్తుంది. పాయింట్లు లేకుండా, నెట్ రన్?రేట్ వల్ల ఉపయోగం ఏమిటి ? ఒకవేళ మీ ఖాతాలో పాయింట్లు ఉండి, ఇతర జట్లతో పోటీ పడుతున్నప్పుడు మాత్రమే నెట్ రన్?రేట్ ముఖ్యం. అందుకే నెట్? రన్??రేట్?పై దృష్టి పెట్టకుంటా స్వేచ్ఛగా ఆడండి. ఓడిపోయినా ఫర్వాలేదు. కనీసం మీరు ప్రయత్నిస్తే పట్టుదల ఉంటుంది" అని పేర్కొన్నాడు.

# 3 సార్లు ఛాంపియన్ ఖాతాలో 4వ ఓటమి



మూడు సార్లు ఐపీఎల్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ ఖాతాలో నాలుగో ఓటమి చేరింది. మంగళవారం చెపాక్ వేదికగా జరిగిన పోరులో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో 32 పరుగుల తేడాతో ఓడింది. ఫలితంగా ఆడిన 5 మ్యాచ్‌ల్లో 4 ఓటములు.. ఒక రద్దుతో సింగిల్ పాయింట్‌తో లీగ్ టేబుల్లో 10వ స్థానంలో కొనసాగుతుంది. చూస్తుంటే ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఆఖరి స్థానం ఖాయం అయ్యేలా ఉంది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 192 పరుగులు చేసింది. సంజూ సామ్సన్ (32 బంతుల్లో 48; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. డివాల్డ్ బ్రేవిస్ (29 బంతుల్లో 41; 4 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించాడు. ఆయుశ్ మాత్రే (17 బంతుల్లో 38; 6 ఫోర్లు, 2 సిక్సర్లు) దంచి కొట్టాడు. కేకేఆర్ బౌలర్లలో కార్తీక్ త్యాగి 2 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 160 పరుగులు చేసింది. రమణ్‌దీప్ సింగ్ (35), రోవ్‌మన్ పావెల్ (31 నాటౌట్) మినహా మిగిలిన వారు రాణించలేదు. ఫిన్ అలెన్ (1) విఫలం అయ్యాడు. సునీల్ నరైన్ (24) ఉన్నంత సేపు మెరుపులు మెరిపించాడు. కెప్టెన్ రహానే (28) టెస్టు బ్యాటింగ్ చేశాడు. రఘువంశి (27) తనకు దక్కిన ఆరంభాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. రింకూ సింగ్ (6) పేలవ ఫామ్ కొనసాగుతుంది. కామెరూన్ గ్రీన్ (0) గోల్డెన్ డక్ అయ్యాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో నూర్ అహ్మద్ 3 వికెట్లతో చెలరేగాడు. అన్షుల్ కాంబోజ్‌కు 2 వికెట్లు లభించాయి. ఖలీల్ అహ్మద్, అకీల్ హుస్సేన్‌లకు తలా ఒక వికెట్ లభించింది. ఈ విజయంతో టోర్నీలో రెండో గెలుపును సొంతం చేసుకున్న చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో ముందుకు కదిలింది. ప్రస్తుతం ఆడిన 5 మ్యాచ్‌ల్లో రెండు విజయాలు.. 3 ఓటములతో 4 పాయింట్లను ఖాతాలో వేసుకొని 8వ స్థానంలో కొనసాగుతుంది. హ్యాట్రిక్ ఓటముల తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా 2 మ్యాచ్‌ల్లో గెలవడం విశేషం. చెన్నై ఇన్నింగ్స్ విషయానికొస్తే, ఆరంభంలోనే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (7) వికెట్‌ను కోల్పోయి స్వల్ప నిరాశకు గురైనప్పటికీ, మిగిలిన బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో జట్టును ఆదుకున్నారు. స్టార్ బ్యాటర్ సంజు శాంసన్ అత్యంత బాధ్యతాయుతంగా ఆడి 48 పరుగులు చేశాడు. అయితే, కేవలం రెండు పరుగుల దూరంలో హాఫ్ సెంచరీ చేసే అవకాశాన్ని త్రుటిలో కోల్పోయాడు. గాయం కారణంగా గత కొన్ని మ్యాచ్‌లకు దూరమై, ఈ మ్యాచ్‌తో రీ-ఎంట్రీ ఇచ్చిన డెవాల్డ్ బ్రెవిస్ (41) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా, సర్ఫరాజ్ ఖాన్ (23) తన వంతు సహకారాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌లో యువ ఆటగాడు ఆయుశ్ మాత్రే ఆడిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీజులోకి వచ్చిన క్షణం నుండే కోల్‌కతా బౌలర్లపై విరుచుకుపడ్డ మాత్రే, కేవలం 17 బంతుల్లోనే 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 38 పరుగులు రాబట్టాడు. ఇన్నింగ్స్ చివరలో శివం దూబె (13 నాటౌట్), జెమీ ఓవర్టన్ (7 నాటౌట్) వేగంగా పరుగులు జోడించడంతో చెన్నై జట్టు పటిష్టమైన స్థితికి చేరుకుంది.

# సన్ రైజర్స్ జట్టులోకి దిల్షాన్ మధుశంక

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత విజయంతో దూసుకుపోతున్న సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాజస్థాన్ రాయల్స్‌పై స్టన్నింగ్ విజయం సాధించిన మరుసటి రోజే ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్ ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. గాయం కారణంగా ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే అతను ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. ఈ క్రమంలో అతని స్థానాన్ని భర్తీ చేయడానికి శ్రీలంకకు చెందిన ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ దిల్షాన్ మధుశంకను ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఎంపిక చేసింది. ఈ మేరకు ఐపీఎల్ మేనేజ్మెంట్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీలంక తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న మధుశంకకు స్వింగ్ బౌలింగ్‌లో మంచి పట్టు ఉంది. ఇప్పటివరకు అతను శ్రీలంక తరపున ఒక టెస్ట్, 28 వన్డేలు, 19 టీ20 మ్యాచ్‌లు ఆడి మొత్తం 70 వికెట్లు పడగొట్టాడు. గతంలో ముంబై ఇండియన్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నప్పటికీ, గాయం వల్ల ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం లభించలేదు. ఇప్పుడు రూ. 75 లక్షల ఒప్పందంతో సన్ రైజర్స్ గూటికి చేరుతున్నాడు. పవర్ ప్లే ఓవర్లలో బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడం ఇతని ప్రత్యేకత. ఇతని రాకతో ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ విభాగం మరింత బలోపేతం కానుంది. ప్రస్తుతం సన్ రైజర్స్ బౌలింగ్ యూనిట్ చాలా పటిష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే యువ సంచలనాలు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ తమ అరంగేట్రం మ్యాచ్‌లోనే చెరో నాలుగు వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచారు. వీరికి తోడుగా హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్ వంటి అనుభవజ్ఞులు కూడా ఉన్నారు. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఏప్రిల్ 17న టీమ్‌తో చేరే అవకాశం ఉంది. అప్పటివరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో జట్టు ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో హైదరాబాద్ అదిరిపోయే పర్ఫార్మెన్స్ ఇచ్చింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో ప్రఫుల్, సాకిబ్ తమ అద్భుత బౌలింగ్‌తో రాజస్థాన్‌ను 159 పరుగులకే కట్టడి చేశారు. ఈ 57 పరుగుల భారీ విజయంతో టీమ్ ఫుల్ జోష్‌లో ఉంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో శనివారం తమ హోమ్ గ్రౌండ్ అయిన రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మధుశంక అరంగేట్రం చేస్తాడేమో చూడాలి. ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న ఈ పోరు కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.



# ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

## భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి


రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.



# సర్ మరో అవకాశం ఇవ్వండి

## బుచ్చిబాబు పోస్ట్.. వైరల్

ప్రస్తుతం అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ పెద్దితో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది. వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా రామ్‌చరణ్ 'ఎస్క్వైర్ ఇండియా' కు ఇంటర్వ్యూ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోల్లో చరణ్ స్టైలిష్ లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. దీనికి దర్శకుడు బుచ్చిబాబు చేసిన కామెంట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'సర్.. మరో అవకాశం ఇవ్వండి' అని సరదాగా కామెంట్ చేశారు. ఈ చిన్న కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీంతో 'పెద్ది' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రానుందని వార్తలు మొదలయ్యాయి. గ్యాంగ్‌స్టర్ సినిమా తీయమంటూ అభిమానులు కూడా రిప్లైలు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పెద్దిపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ఈ సినిమాలోని పాటలు ఆదరణను సొంతం చేసుకోవడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.






# కృతికి ఇదే లాస్ట్ ఛాన్స్!

టాలీవుడ్‌లో ఎంట్రీతోనే బ్లాక్ బస్టర్ అందుకున్న హీరోయిన్‌గా గుర్తింపు పొందిన కృతి శెట్టి ప్రస్తుతం కెరీర్లో కఠిన దశను ఎదుర్కొంటోంది. ఉప్పెనతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఆమెకు, ఆ తరువాత వరుస ఆఫర్లొచ్చాయి. వాటిలో బంగార్రాజు, శ్యామ్ శింగరాయ్ తప్ప మిగిలినవన్నీ ఫ్లాపులవడంతో డౌన్‌ఫాల్‌ను చూసింది. టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గడంతో, కొత్త అవకాశాల కోసం కోలీవుడ్ వైపు అడుగులు వేసిన కృతి, అక్కడైనా తన లక్ మారుతుందనే ఆశ పెట్టుకుంది. అయితే, అక్కడ కూడా ఆమెకు ఆశించిన ఫలితాలు దక్కకపోవడం గమనార్హం. సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా మొదలైన ఆమె ప్రయాణం, ఇప్పుడు స్ట్రగుల్ ఫేజ్‌గా మారడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. అయితే టాలీవుడ్ లో లక్ కలిసి రావడం లేదని, కోలీవుడ్‌కి వెళ్లి చేసిన తాజా ప్రయత్నాలు కూడా కృతికి నిరాశనే మిగిల్చాయి. వా వాతియార్ లో కార్తీతో జోడీగా కనిపించినా, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. తరువాత రీసెంట్ గా లవ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ప్రదీప్ రంగనాథన్ తో కలిసి నటించినా, ఆ ప్రాజెక్ట్ కూడా విజయాన్ని అందించలేకపోయింది. ముఖ్యంగా విఘ్నేష్ శివన్ లాంటి డైరెక్టర్ తో పని చేసినా హిట్ రాకపోవడం, కృతి కెరీర్‌పై మరింత ప్రభావం చూపింది. మంచి బ్యానర్లు, పేరున్న నటులతో సినిమాలు చేసినా ఫలితం లేకపోవడంతో కృతికి ప్రతీసారీ నిరాశ తప్పడం లేదు. హీరోయిన్స్ కెరీర్‌లో ఇండస్ట్రీ మార్పులు సాధారణమే అయినా, టాలీవుడ్ నుంచి కోలీవుడ్ కు, మళ్లీ కోలీవుడ్ నుంచి టాలీవుడ్ కు అనే కృతి జర్నీ ఇప్పుడొక స్ట్రాటజిక్ మూమెంట్‌గా కనిపిస్తోంది. సరైన టైంలో సరైన ప్రాజెక్ట్ పడితే కెరీర్ ఎలా తిరగబడుతుందో ఇండస్ట్రీలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడదే మ్యాజిక్ కృతి విషయంలోనూ పనిచేస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి, అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ కృతి కెరీర్‌కు లాస్ట్ ఛాన్స్ అని చెప్పుకోవచ్చు. మరి ఈ సినిమా అయినా ఆమె కెరీర్ కు టర్నింగ్ పాయింట్ గా నిలుస్తుందా లేదా అనేది చూడాలి.

# నన్ను నమ్మి..నడిపించిన నా దేవత

## భార్య రహస్య గోరఖ్‌పై కిరణ్ ప్రశంసలు

యువ హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కేఏ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయన సమర్పణలో రూపొందిన 'తిమ్మరాజుపల్లి టీవీ' చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ద్వారా కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సుమారు 25 మందికి పైగా కొత్త నటీనటులను, దర్శకుడు వి. మునిరాజ్‌ని పరిశ్రమకు పరిచయం చేస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ప్రీ–రిలీజ్ ఈవెంట్ ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం చేసిన ప్రసంగం అందరినీ కదిలించింది. 'ఈ సినిమా కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు.. పల్లెల నుంచి పెద్ద కలలతో వచ్చిన సుమారు 50 మంది టెక్నీషియన్లు, నటీనటుల జీవిత స్వప్నం' అని ఆయన తెలిపారు. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఎవరినీ సహాయం కోరలేదని చెప్పిన కిరణ్, ఈసారి మాత్రం కొత్తవారి కష్టానికి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో పరిశ్రమ పెద్దలు, విమర్శకులు ఈ సినిమాను ఆదరించాలని కోరారు. ఈ వేడుకలో ఆయన తన భార్య, నటి రహస్య గోరఖ్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా నిలిచాయి. తాను హీరో కాకముందు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ, ఆ సమయంలో రహస్య తనకు అండగా నిలిచిందని చెప్పారు. అవకాశాల కోసం తిరిగిన రోజుల్లో కూడా ఆమె నన్ను నమ్మింది. తినడానికి కూడా కష్టమైన సమయంలో ఇంటి నుండి భోజనం తీసుకువచ్చి నన్ను ఆదుకుంది. నేను హీరో అవుతానని విశ్వసించి నా చేయి పట్టుకుంది అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న సినిమా అయినప్పటికీ టెక్నికల్ పరంగా ఎక్కడా రాజీ పడలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్ర బృందం కష్టానికి గుర్తింపుగా, వారి కుటుంబ సభ్యుల కోసం భారతదేశంలోనే అతిపెద్ద స్క్రీన్‌పై స్పెషల్ ప్రీమియర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం విశేషం.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA